f /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
గురువారం
13-07-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 188
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

ఆషాఢ మాసం, గురువారం, తిథి : ఏకాదశి సా.06.25 వరకు, నక్షత్రం: కృత్తిక, సా :08.52 వరకు, వర్జ్యం: మ.01.55-03.37 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.12-11.04 వరకు, రాహుకాలం: మ.01.59-03.36 వరకు




## కాశ్మీర్‌లో ఉగ్ర కుట్ర భగ్నం

ఐదుగురు ఉగ్రవాదుల అరెస్ట్

**శ్రీనగర్, జూలై 12 :** జమ్మూ కశ్మీర్‌లో పోలీసులు, సైన్యం సంయుక్తంగా ఉగ్ర కుట్రను భగ్నం చేశాయి. బుద్గామ్‌లో ఐదు గురు ఉగ్రవాదులను బలగాలు అరెస్టు ..మిగతా 2లో

# లబ్ధిదారులకే పూర్తి హక్కులు



అసైన్డ్, లంక భూముల రైతులకు పూర్తి హక్కులు

జులై నెలలో చేపట్టనున్న పలు సంక్షేమ కార్యక్రమాలకు కేబినెట్ ఆమోదం

18న జగనన్న తోడు నిధుల జమ

20న సీఆర్డీఏ, ఆర్5 జోన్లలో ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం

21న నేతన్న నేస్తం నిధుల జమ

26న సున్నా వడ్డీ కింద డ్వాక్రా మహిళలకు డబ్బు జమ

28న జగనన్న విదేశీ విద్యా పథకం

కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ

కేబినెట్ కీలక నిర్ణయాలు

**అమరావతి, జూలై 12 (మనం న్యూస్):**

రాష్ట్రంలో అసైన్‌మెంట్ ల్యాండ్స్, నిరుపేదలకు ఇచ్చిన భూముల విషయంలో ప్రభుత్వం హర్షణీయమైన నిర్ణయం తీసుకుంది. మొత్తం అసైన్మెంట్ ల్యాండ్స్, లంక భూములకు సంబంధించి పూర్తి హక్కులు లబ్ధిదారులకే కేటాయించాలని నిర్ణయించింది. ఈ మేరకు బుధవారం సీఎం వైయస్ జగన్ అధ్యక్షతన జరిగిన కీలక భేటీలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. మూడున్నర గంటలపాటు సాగిన కేబినెట్ భేటీలో 55 అంశాలపై చర్చించారు. అసైన్డ్ ల్యాండ్ పొందిన లబ్ధిదారులు భూమి పొందిన 20 ఏళ్ల తర్వాత పూర్తి హక్కులు అనుభవించేలా కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఇతర రైతుల మాదిరిగానే వారికి క్రయ-విక్రయాలపై పూర్తి హక్కులు దక్కుతాయని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ తెలిపారు. కేబినెట్ నిర్ణయాలను మంత్రి మీడియాకు వివరించారు.

కేబినెట్ నిర్ణయాలు ఇలా.. సుమారు 4.58 లక్షల మందికి 510 కోట్లు రుణాలు ఇప్పిస్తూ.. వడ్డీ మాఫీ రూ.10.3 కోట్లు చెల్లింపులు కార్యక్రమం ఈ నెల 18న జగనన్న తోడు కార్యక్రమం ..మిగతా 2లో



## గ్రీన్ ఇండియాలో భాగస్వాములవుదాం

ఇంధన సంరక్షణ పట్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా కాలుష్య నియంత్రణ కోసం అనేక కార్యక్రమాలు

పర్యావరణానికి హితమైన బయో ఇథనాల్ ఇంధనం వాడకంలోకి తీసుకు వస్తున్నాం

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

**రేణిగుంట, తిరుపతి జూలై 12, (మనం న్యూస్):** భారత జాతీయ రహదారుల నిర్వహణ సంస్థ సామాజిక బాధ్యతతో పర్యావరణ సుస్థిరత పట్ల నిబద్ధతతో పర్యావరణం మరియు ఇంధన సంరక్షణ పట్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా కాలుష్య నియంత్రణ కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని మనం అందరం గ్రీన్ ఇండియాలో భాగస్వాములవుదాం అని రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల కేంద్ర మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం జాతీయ రహదారుల వెంబడి దేశవ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని కేంద్ర రోడ్లు, జాతీయ రహదారుల మంత్రి రేణిగుంట మండలం కొత్తపాలెం గ్రామ పరిధిలోని జాతీయ రహదారి వెంబడి మొక్కలు నాటి ప్రారంభించి, రేణిగుంట నుండి చీఎ-71లోని నాయుడుపేట వరకు 1000 మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పర్యావరణానికి హితమైన బయో ఇథనాల్ ఇంధనం ..మిగతా 2లో



## వరుణ బీభత్సం

షిమ్లా: ఉత్తర భారత దేశంలోని పలు రాష్ట్రాల్లో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఇప్పటి వరకు 100 మందికిపైగా మృతి చెందినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అత్యధికంగా హిమాచల్ ప్రదేశ్ లోనే 80 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు. దీంతోపాటు ఆ రాష్ట్రంలో భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. పలు చోట్ల రోడ్లు కొట్టుకుపోవడం, కొండచరియలు విరిగిపడటం వంటి ఘటనలు చోటు చేసుకొన్నాయి. హిమాచల్ పర్వత ప్రాంతాల్లో దాదాపు 300 మంది పర్యాటకులు చిక్కుకుపోయారు. పంజాబ్లో 15 మంది, ఉత్తరాఖండ్‌లో గత 24 గంటల్లో కొండచరియలు విరిగిపడి 9 మంది చనిపోగా.. 13 మంది గాయపడ్డారు. హిమాచల్ ప్రదేశ్లో జరిగిన ఆస్తినష్టమే రూ.4,000 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. రాజస్థాన్, పంజాబ్, జమ్మూ కశ్మీర్, హరియాణల్లో కూడా భారీగా వర్షపాతం నమోదవుతోంది.



## విపత్తు నిధులు విడుదల

ఢిల్లీ: దేశవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వానలు, వరదల కారణంగా కొన్ని రాష్ట్రాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉత్తరాదిలో భారీ వర్షాల వల్ల జనజీవనవం అస్తవ్యస్తమైంది. ఈ నేపథ్యంలో కేంద్రం ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. కేంద్రం బుధవారం విపత్తు నిధులను విడుదల చేస్తున్నట్టు తెలిపింది. కాగా, భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో నిధుల విడుదల మార్గదర్శకాలను కేంద్రం సడలించిం ది. గతేడాది యటిలైజేషన్ సరిఫ్టికెట్ల కోసం ఎదురుచూడకుండా నేరుగా నిధులను విడుదల చేసింది. ఇక, ఏపీకి రూ.493.60 కోట్లు, తెలంగాణ కు రూ.188.80 కోట్లు, మహారాష్ట్రకు అత్యధికంగా రూ.1,420.80 కోట్లు విడుదల చేసింది.



## ఏడుగురు సస్పెండ్

ఒడిశా: ఒడిశా రైలు ప్రమాద ఘటనలో రైల్వే భద్రతా కమీషనర్ నేతృత్వంలో జరుగుతున్న విచారణలో ఘోర ప్రమాదానికి కారణమైన ఏడుగురు అద్యోగులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది దక్షిణ తూర్పు రైల్వే శాఖ. వీరిలో ఇదే కేసులో అంతకు ముందు సీబీఐ అరెస్టు చేసిన ముగ్గురు అధికారులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా దక్షిణ తూర్పు రైల్వే డివిజన్ మేనేజర్ అనిల్ కుమార్ మిశ్రా మీడియా సమావేశాన్ని నిర్వహించి ఈ విషయాన్ని ప్రకటించారు. సస్పెన్షన్ కు గురైన అధికారులు ఏమాత్రం జాగ్రత్త వ్యవహరించి అప్రమత్తంగా ఉన్నా ఇంతటి ఘోరం జరిగి ఉండేది కాదని, వారి నిర్లక్ష్యంగానే ఈ ప్రమాదం జరిగిందని ఆయనన్నారు.

## అమరావతిని దెబ్బ తీయడంతో ఆగిన అభివృద్ధి



జగన్ మూర్ఖానికి మూల్యం చెల్లించుకున్న ఏపీ

పోలవరం ఆలస్యం కావడంతో వెనక్కిపోయిన పురోగతి

రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా రాజకీయ అడుగులు

మీడియాతో చిట్‌చాట్‌లో చంద్రబాబు ఆవేదన

**అమరావతి, జూలై 12 (మనం న్యూస్):** సీఎం జగన్ ఒక మూర్ఖుడని.. రాజధాని అమరావతిని చంపేశారని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. అమరావతి ఉండి ఉంటే చాలా అద్భుతమైన నగరంగా ఉండేదన్నారు. హైదరాబాద్‌ను ఆనాడు అభివృద్ధి చేసానని.. ఈ రోజు అది మహానగరంగా మారిందని చెప్పుకొచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం జగన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పోలవరం పూర్తి అయితే దక్షిణ భారత దేశంలో నెంబర్ వన్ ..మిగతా 2లో



## వాలంటీరు వ్యవస్థకు అధిపతి ఎవరు?

ఆంధ్రప్రదేశ్ డేటా మొత్తం నానక్‌రామ్‌గూడలో..

సీఎం పదవికి జగన్ అనర్హుడు... పవన్ సంచలన వ్యాఖ్యలు

ముష్కరులు, నేరగాళ్లతో పోరాడుతున్నా.. : పవన్ కల్యాణ్

వివరాలు... 2లో

## అసత్య ప్రచారంపై లోకేశ్ న్యాయపోరాటం



గుర్రంపాటి దేవేందర్ రెడ్డి, పోతుల సునీతలపై కేసుల

మంగళగిరి మెజిస్ట్రేట్ కోర్టులో క్రిమినల్ కేసులు నమోదు

మెజిస్ట్రేట్ ముందు వాంగ్మూలం ఇవ్వనున్న యువనేత లోకేశ్

నేడు, రేపు పాదయాత్రకు బ్రేక్

**అమరావతి, జూలై 12 (మనం న్యూస్):** టీడీపీపైన, టీడీపీ నేతలపై వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాన్ని గట్టిగా ప్రతిఘటించాలని తెలుగుదేశం నిర్ణయించింది. న్యాయపోరాటం చేసేందుకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్వయంగా రంగంలోకి దిగారు. గుర్రంపాటి దేవేందర్ రెడ్డి, పోతుల సునీతలపై క్రిమినల్ కేసులు దాఖలు చేశారు. మంగళగిరి మెజిస్ట్రేట్ కోర్టులో క్రిమినల్ కేసులు నమోదు చేశారు. దీనికి సంబంధించి మంగళగిరి అడిషినల్ మెజిస్ట్రేట్ ముందు లోకేశ్ వాంగ్మూలం ..మిగతా 2లో




## వేద విద్యను విశ్వవ్యాప్తం చేయాలి

వైదిక సందేహాలకు వేదోక్త సమాధానం రాబట్టాలి

వేద విద్య, వేద విజ్ఞానం ఆధునిక సమాజానికి అత్యవసం

సమాజ రుగ్మతలను రూపుమాపే బాధ్యత వేదవిద్యార్థులదే

వేద విశ్వవిద్యాలయం 18వ వార్షికోత్సవంలో టిటిడి ఇవో ధర్మారెడ్డి

2

## ప్రభుత్వం మారాలన్నదే ప్రజల ఆకాంక్ష

జనసేన నేత నాదెండ్ల మనోహర్



**ఏలూరు, జూలై 12 (మనం న్యూస్):** రాష్ట్రంలో ప్రభుత్వం మారాలనే ఆకాంక్షతో ప్రజలు వారాహి యాత్రకు పెద్దఎత్తున స్వాగతం పలుకుతున్నారని జనసేన పార్టీ పీఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ సమస్యలపైన విమర్శిస్తున్నరూ కానీ ఎవరిని వ్యక్తిగతంగా విమర్శించట్లేదని స్పష్టం చేశారు. ఎందుకు ప్రజల వ్యక్తిగత సమాచారం తీసుకుంటున్నారు అని ప్రశ్నించారు. జనసేన పార్టీ లోతుగా అధ్యయనం చేసిన తరువాత మాత్రమే మాట్లాడుతుందన్నారు. ఎందుకు ఇంత డేటా బేస్ ప్రజల నుంచి కలెక్ట్ చేస్తున్నారో, ఎక్కడికి పంపుతున్నారో ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వాలంటీర్లు ప్రభుత్వ కార్యకర్తలు కాదా?... కావాలనే వాలంటీర్లను రెచ్చగొడుతున్నారని నాదెండ్ల మనోహర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### మంచిమాట

ఓటమి, ఒంటరితనం
ఈ రెండు జీవితంలో
చాలా నేర్పిస్తాయి..
ఒకటి ఎలా గెలవాలో
నేర్పిస్తే.. ఇకోటి ఎవర్ని
నమ్మాలో ఎలా బ్రతకాలో
నేర్పిస్తుంది.

శుభోదయం

## గ్రీన్ ఇండియాలో భాగస్వాములవుదాం

(మొదటిపేజీ తరువాయి)

వాడకంలోకి తీసుకు వస్తు న్నాం, దీనివల్ల కాలుష్యం తగ్గడం, పెట్రోల్, డీజల్ ధరలు తగ్గతాయి అన్నారు. కేంద్ర మంత్రి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీజీ డైనమిక్ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా గుర్తింపు పొందుతోందని అన్నారు. ప్రధానమంత్రి ఆలోచనతో నైపుణ్యంతో కూడిన విధానం దేశంలో జాతీయ రహదారుల ఏర్పాటు విస్తరణ జరిగిందని అన్నారు .2014 నుంచి 2023 వరకు కేవలం 9 ఏళ్ల స్వల్ప వ్యవధిలో జాతీయ రహదారుల పొడవు దాదాపు రెట్టింపు అయిందని వివరించారు. చీఎ తన సామాజిక బాధ్యత కార్యక్రమాల అమలుతో మరియు పర్యావరణ సుస్థిరత పట్ల నిబద్ధతతో పర్యావరణం మరియు ఇంధన సంరక్షణ, ప్రత్యక్ష మరియు పరోక్ష ఉద్గారాలను మరియు కార్బన్ పాదముద్రలను తగ్గించడం కోసం సమర్థవంతంగా పని చేస్తున్నదని, జాతీయ రోడ్డు ప్రాజెక్టులో నరికివేయబడిన ప్రతి చెట్టుకు రెట్టింపు సంఖ్యలో చెట్లను నాటడం ద్వారా పరిహారంగా పూర్తిగా పెరిగిన మరియు పెద్ద సైజు చెట్లు విజయవంతంగా నాటడం జరుగుతున్నదన్నారు. పర్యావరణ అనుకూల జాతీయ రహదారులను అభివృద్ధి చేయడానికి ప్లాంటేషన్ డ్రైవ్లను చేపట్టిందని, 2016-17 నుండి 2021-22 వరకు నాటిన మొక్కల సంఖ్య గణనీయంగా పెరిగింది. వాహనాల నుంచి వెలువడే ప్రత్యక్ష కాలుష్యం తగ్గించేందుకు 2016-17 నుంచి 2021-22 వరకు దాదాపు 2.74 కోట్ల మొక్కలు నాటి, అన్ని చెట్లు మరియు మొక్కలు 'హరిత్ పాత్' మొబైల్ యాప్ ద్వారా జియో-ట్యాగ్ చేయడం జరుగుతున్నదని తెలిపారు. నేడు ఎన్‌హెచ్ఏఐ 300 కంటే ఎక్కువ ప్రాజెక్టులో దేశవ్యాప్తంగా ప్లాంటేషన్ డ్రైవ్ను నిర్వహిస్తోందని మరియు ప్రతి ప్రాజెక్టులో కనీసం 1000 మొక్కలు నాటి నేటి ప్లాంటేషన్ డ్రైవ్లో దేశవ్యాప్తంగా 3 లక్షలకు పైగా నాటనున్నామని తెలిపారు. వాతావరణ మార్పు యొక్క సవాళ్లకు భారత ప్రభుత్వం యొక్క ఖచ్చితమైన ప్రతిస్పందనలలో రండి మనం అందరం కలిసి చేతులు కలపండి మరియు గ్రీన్ ఇండియాలో భాగమవుతాము అని పిలుపునిచ్చారు. పర్యావరణానికి బయో ఇథనాల్ ఇంధనం వాడకంలోకి తీసుకు వస్తున్నాం, దీనివల్ల కాలుష్యం తగ్గడం, పెట్రోల్ , డీజల్ ధరలు తగ్గతాయి అన్నారు. తిరుపతి పార్లమెంటు సభ్యులు డాక్టర్ గురుమూర్తి మాట్లాడుతూ జాతీయ రహదారుల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 17వేల కోట్లు మంజూరు చేసి అభివృద్ధిలో భాగస్వాములైన మీకు రాష్ట్ర ప్రభుత్వం తరపున తిరుపతి పార్లమెంటు సభ్యునిగా ధన్యవాదాలు తెలుపుతున్నాం అని, తిరుపతి నగరానికి మల్టీ ఫెసిలిటీ బస్ స్టేషన్ మంజూరు అంశంపై పరిశీలించాలని కోరారు.శ్రీకాళహస్తి శాసన సభ్యులు బియ్యపు మధుసూదన రెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారులు అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. ఆయుష్ ఆయుర్వేద సంబంధిత మొక్కలు నాటితే రాబోవు తరాలకు మంచి కలుగుతుందన్నారు. ఇక్కడ రహదారి నిర్మాణం వేగవంతం చూస్తే అధికారులను అభినందించకుండా ఉండలేం అన్నారు. గడ్కరీ మనం ఏది అడిగినా వెంటనే వంద శాతం మంజూరు చేసే గుణం వుంది అని, మన సిఎం జగనన్న కు ఆయనపై అపార అభిమానం వుందన్నారు.ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో అధికారులు, స్కౌట్స్ అండ్ గైడ్స్ పెద్ద ఎత్తున భాగస్వామ్యులు అయ్యారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు , తిరుపతి ఎంపీ గురుమూర్తి, ఆం.ప్ర రోడ్లు భవనాలు శాఖ కార్యదర్శి ప్రద్యుమ్న, తిరుపతి జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, జెసి డికె.బాలాజీ, శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి, ఎన్హెచ్ఏఐ ఆర్. ఓ, విజయవాడ రాకేష్ కుమార్ సింగ్, ఎన్హెచ్ఏఐ అడ్వైసర్ ప్లాంటేషన్ ఏకే జైన్, ఎన్హెచ్ పిడి వెంకటేశ్వర్లు, సిఈ ఎన్హెచ్ రామచంద్ర, మోర్త్ ఆర్ఓ బెహ్రా, జిల్లా ఆర్ అండ్ బి అధికారి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేద విద్యను విశ్వవ్యాప్తం చేయాలి

తిరుపతి(టీటీడీ), జూలై 12 (మనం న్యూస్): వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు, ఇతర వైదిక అంశాలకు సంబంధించి సందేహాలపై ఆధార సహితంగా నివృత్తి చేయగలిగే స్థాయికి వేద విశ్వవిద్యాలయం చేరుకోవాలని టీటీడీ ఈవోఎవిధర్మారెడ్డి పిలుపునిచ్చారు. వేద విద్య, వేద విజ్ఞానం ఆధునిక సమాజానికి అత్యవసరమైన నేటి పరిస్థితుల్లో విశ్వవిద్యాలయం ప్రపంచ చిత్రపటంపై ప్రత్యేక స్థానం సాధించుకోవాలని సూచించారు. శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం 18వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈవో మాట్లాడుతూ.. వేద విద్యను విశ్వవ్యాప్తం చేసి సమాజం ధర్మబద్ధంగా నడవాలనే ఉద్దేశంతో టీటీడీ వేద విశ్వవిద్యాలయం ప్రారంభించిందన్నారు. సమాజంలోని రుగ్మతలను రూపుమాపి మంచి వైపు నడిపించే గురుతర బాధ్యతను వేద విద్యార్థులు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులు వేద విజ్ఞానాన్ని నూతన మార్గంలో ప్రపంచానికి అందించేలా కృషి చేయాలన్నారు. తాళపత్ర గ్రంథాల్లోని విజ్ఞానాన్ని వెలుగులోకి తెచ్చి ప్రపంచానికి అందించేందుకు కృషి చేయాలని కర్తవ్య బోధ చేశారు. జన్మ, మృత్యు రహస్యాలు, మానవ శరీరాన్ని నడిపించే శక్తికి సంబంధించిన విజ్ఞానం పై ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు సంబంధించి నిర్దిష్ట పరిశోధనలు చేసి ప్రపంచం శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం వైపు చూసేలా పని చేయాలన్నారు. యోగ, క్రియ, ధ్యానం నేటి సమాజానికి ఎంతో అవసరమని ఆయన చెప్పారు. ప్రపంచం సంపాదించడం, కూడబెట్టుకోవడం అనే అంశాలపైనే ప్రయాణం చేస్తున్న పరిస్థితుల్లో మానవులకు ఆరోగ్యం, శాంతి, ఉపశమనం కల్పించే కేంద్రంగా విశ్వవిద్యాలయం తయారు కావాలన్నారు. జేఈవో సదా భార్గవి, ఉప కులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య రాధేశ్యాం పాల్గొన్నారు. వేద విజ్ఞానాన్ని ప్రపంచానికి తెలియజేయడం కోసం శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం ఏర్పాటుచేసిన భారతీయ విజ్ఞాన ధార యూట్యూబ్ ఛానల్‌ను ఈవో ఆవిష్కరించారు. అలాగే విశ్వవిద్యాలయానికి సంబంధించిన సురభి న్యూస్ లెటర్, వర్సిటీ పరిశోధన, ప్రచురణల విభాగం రూపొందించిన హరివంశం రెండవ భాగం, బ్రహ్మసూత్ర భాష్యం మొదటి, రెండవ భాగం పుస్తకాలను ఆవిష్కరించారు.

## కాశ్మీర్‌లో ఉగ్ర కుట్ర భగ్నం

(మొదటిపేజీ తరువాయి)

చేశాయి. వారి నుంచి భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. ఉగ్రవాదులకు లష్కరే తోయిబాతో సంబంధాలున్నట్లు తెలు ్తున్నది. అమర్‌నాథ్ యాత్రను ఆటంకం కలిగించాలని ఉగ్రవాదులు లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ఉగ్రవాదుల ఆచూకీ మేరకు పో లీసులకు సమాచారం అందించింది. ఈ మేరకు పోలీసులు, భద్రతా బలగాలు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి వారిని అరెస్టు చేశా యి. అరెస్టయిన వారిని రౌఫ్ అహ్మద్, హిలాల్ మాలిక్, తౌఫిక్ దార్, డానిష్ అహ్మద్, షౌకత్ అలీగా గుర్తించారు.

# లబ్ధిదారులకే పూర్తి హక్కులు

(మొదటిపేజీ తరువాయి)



చేపడుతున్నాం. ఈ నెల 20న సీఆర్డీఏ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం. సీఆర్డీఏ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీలకు లబ్ధి చేకూర్చేలా 50 వేల మందికి ఇళ్లు నిర్మించే పనులు ప్రారంభమవుతాయి. సుమారు రూ.5 వేల కోట్లతో ఈ పనులు ప్రారంభిస్తాం. 21న నేతన్న నేస్తం..ఐదో ఏడాది నేతన్న నేస్తం పథకం అమలులో 80,686 మందికి దాదాపు రూ.300 కోట్లు లబ్ధి. 26న డ్వాక్రా మహిళల కోసం సున్నా వడ్డీ పథకం కార్యక్రమం ఏర్పాటు చేశాం. ఇప్పటికే డ్వాక్రా సంఘాలు తీసుకున్న రుణాలకు సున్నా వడ్డీ కింద రూ.1300 కోట్లు..ఐదు దఫాలుగా మంజూరు చేసే కార్యక్రమం ద్వారా మహిళల ఖాతాల్లో జమచేసే కార్యక్రమం. ఈ నెల 28న జగనన్న విదేశీ విద్యా కార్యక్రమం..రూ.50 కోట్లు 400 మంది విదేశీ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మేలు చేసే కార్యక్రమం. భూమి లేని నిరుపేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములు 63,191.84 ఎకరాలు, లంక భూముల విషయంలో 66,111 మందికి పూర్తి హక్కులు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం. 1966 రెవెన్యూ గ్రామాల్లో ఎస్సీలకు శ్మశాన వాటికలు ఏర్పాటుకు నిర్ణయం. 20 ఏళ్లు సాగు చేసుకున్న దళితులకు సర్వహక్కులతో భూములు ఇచ్చే కార్యక్రమాన్ని సీఎం వైయస్ జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆంక్షలన్నీ ఎత్తేశారు. ఈ కేబినెట్ దళితులకు ప్రత్యేకవరాలు ప్రకటించింది. ల్యాండ్ పర్చేస్ కింద 14,223 మంది రైతులు చెల్లించాల్సిన సొమ్ము ప్రభుత్వం మాఫీ చేసింది. ఇనాం భూముల ద్వారా బీసీలకు ప్రయోజనం కలిగించేలా వారికి సర్వహక్కులు కల్పిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. నంద్యాల జిల్లా బేతంచెర్ల, గుంతకల్, మైదుకూరులో పాలిటెక్నిక్ కాలేజీలకు 128 టీచింగ్, 68 నాన్ టీచింగ్ పోస్టులు మంజూరు. ఒకే లోకేషన్లో ఉన్న పాలిటెక్నిక్, ఐటీఐలను ఇంటిగ్రేట్ చేయాలని నిర్ణయం. అర్చకులకు రిటైర్మెంట్ లేకుండా చట్ట సవరణకు కేబినెట్ ఆమోదం. ప్రభుత్వ ఉద్యోగుల్లాగానే దేవాదాయశాఖ ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు 60 నుంచి పెంపు 62 ఏళ్లకు పెంచుతూ కేబినెట్ నిర్ణయం. జిల్లాకు ఒకటి చొప్పున 26 జిల్లాల్లో స్కిల్ డెవలప్మెంట్ కాలేజీలు.175 పాలిటెక్నిక్ కాలేజీల ఏర్పాటు. విద్యా సంస్థల్లో పూర్తిస్థాయి బోధన సిబ్బంది నియామకం. విద్యా వ్యాప్తిలో భాగంగా సాంకేతిక విద్యావిధానంలో మార్పులకు అనుగుణంగా కోర్సులు ఉండాలని నిర్ణయం. జెఎన్టీయూ కాకినాడకు 27 నాన్ టీచింగ్ స్టాఫ్ నియామకం. యూనివర్సిటీలో బోధన సిబ్బంది కొరతను తీర్చేందుకు కేబినెట్ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు. రిటైర్మెంట్ వయసును 62 ఏళ్ల నుంచి 65 ఏళ్లకు కాంట్రాక్ట్ పద్ధతిలో వారి సేవలు వినియోగం. కర్నూలులో కేన్సర్ ఇనిస్టిట్యూట్‌కు 247 పోస్టులు మంజూరు చేస్తూ కేబినెట్ నిర్ణయం. టోఫెల్ పరీక్షలకు ప్రభుత్వ విద్యార్థులకు శిక్షణ కోసం ప్రముఖ విద్యాసంస్థ ఈటీఎస్‌తో చేసుకున్న ఒప్పందానికి కేబినెట్ ఆమోదం.

## అమరావతిని దెబ్బ తీయడంతో ఆగిన అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)



అయ్యేదన్నారు. సంపద సృష్టించే అమరావతిని జగన్ చంపేశారు.. ఒకరి మూర్ఖత్వానికిపిచ్చితనానికి రాష్ట్రం బలికావాలా? అని ప్రశ్నించారు. అమరావతిని రాజధానిగా ప్రకటించకముందు అక్కడ భూమి ధరెంత? రాజధానిగా కొనసాగి ఉంటే ఎంత ఉండేదో ఎవరైనా బేరీజు వేశారా? అని చంద్రబాబు ప్రశ్నించారు. జీవనాడి పోలవరాన్ని ముంచేస్తే, ప్రజల్లో చైతన్యం ఏమైందని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణాగోదావరితో రెండు రాష్ట్రాల్లో ప్రతి ఎకరాకు నీళ్లివ్వొచ్చు ? భూకబ్జాలు, సెటిల్ మెంట్లతో వేలకోట్లు దోచేశారు. రైతులు కోలుకోలేని దుస్థితిలో ఉన్నారు. తెలంగాణలో రైతు ఆత్మహత్యలు తగ్గితే ఏపీలో పెరుగుతున్నాయి. కౌలు రైతులు పూర్తిగా నాశనమయ్యారని ఆరోపించారు. జగన్ మూర్ఖత్వానికి ఒక జాతి మొత్తం బలి అవ్వాలా అని ప్రశ్నించారు. జగన్ లాంటి వాడిని తన జీవితంలో ఎప్పుడు చూడలేదన్నారు. భూముల సెటిల్‌మెంట్లు చేసి వేల కోట్లు సంపాదించారని ఆరోపించారు. ఋషికొండను కొట్టేసి బోడిగుండు చేశారన్నారు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ నెంబర్ 2లో ఉందన్నారు. కౌలు రైతులు పూర్తిగా నాశనము అయ్యారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పవర్ సెక్టార్‌లో రిఫార్మ్స్ తీసుకువచ్చి విజయం సాధించా మన్నారు. భవిష్యత్‌లో ఫ్యూయల్, ఎనర్జీ సెక్టార్స్‌పై ప్రజల నుంచి తిరుగుబాటు వస్తుందన్నారు. సోలార్, విండ్, ఎనర్జీ సెక్టార్స్‌కు మంచి భవిష్యత్తు ఉంటుందని చంద్రబాబు పేర్కొన్నారు. ఎలక్షన్ మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ అన్ని వర్గాలను ఆకటుకుంటోందన్నారు. స్త్రీ శక్తి, యువత దేశవ్యాప్తంగా కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. భారత్ మినహా ప్రపంచవ్యాప్తంగా యువత జనాభా తగ్గిపోతోం దన్నారు. భారత్‌లో యువత జనాభా 2040 వరకు ఇబ్బంది లేదన్నారు. తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, మహిళకు ఉచిత ప్రయాణం, ఉచిత గ్యాస్ మహిళల్లో ఆత్మగౌరవం నిలిపేందుకే ఈ పథకలు అని చెప్పుకొచ్చారు. తెలంగాణ సీఎం కేసీఆర్ కూడా తెలంగాణలో ఎకరా అమ్మితే.. ఆంధ్రాలో 100 ఎకరాలు కొనవచ్చు అని చెబుతున్నారని బాబు తెలిపారు. నేను ఆ రోజు టెక్నాలజీ అంటే నన్ను అందరూ ఎగతాళి చేశారు. ఈ రోజు అదే టెక్నాలజీ అందరికీ ఉపయోగ పడుతుందని అన్నారు. యువత శక్తిని ఉపయోగించి వారిని ముందుకు నడిపిస్తాం. కియా మోటార్స్ కేవలం క్రెడిబిలిటి వల్లనే వచ్చిందని.. ఐదేళ్లలో జగన్ ఒక బిల్డింగ్ కూడా కట్టలేదని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని వనరులు ఏపీలోనే ఉన్నాయన్నారు. పట్టిసీమ కడితే ఆనాడు ఎగతాళి చేశారని.. మరి ఈ రోజు పట్టిసీమ లేకపోతే ఈ ప్రభుత్వం ఏం చేసేదని ప్రశ్నించారు. పోలవరాన్ని నేడు జగన్ ముంచేశారని విమర్శించారు. ప్రజలు ఇంకా చైతన్య వంతులు కావాలని పిలుపునిచ్చారు. యువతకు 20లక్షల ఉద్యోగాలు ఇస్తామని.. అప్పటి వరకు వారికి నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. టిడిపి, జనసేనతో కలిసి బిజెపిపోటీ చేస్తుందని కేంద్ర మంత్రి చేసిన వ్యాఖ్యలపైనా చంద్రబాబు స్పందించారు. ఎవరెవరో మాట్లాడిన వాటిపై స్పందించి చులకన కాదల్చుకోలేదు. దగాపడ్డ ఏపీ రాష్ట్ర ప్రయోజనాలే ఇప్పుడు నాకు ముఖ్యం. ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే నా లక్ష్యం. పెద్ద బాధ్యత నాపై ఉన్నప్పుడు పెద్ద ఆలోచనలూ అవసరం. పోరాడితే కేంద్రం దిగొస్తుందనడానికి జల్లికట్టు ఘటనే ఉదాహరణ. ఓట్ల అవకతవకలపై ఢిల్లీని కూడా వదిలిపెట్టబోం అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. పొత్తుల గురించి అందరూ మాట్లాడుతున్నారని.. తీసుకునే ప్రతి నిర్ణయం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకునే విధంగా ఉంటుందని ప్రకటించారు. అన్ని ఆలోచించి రాష్ట్రానికి మంచి జరిగే నిర్ణయం తీసుకుంటానని స్పష్టం చేసారు. మినీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ 6 హామీలు అన్ని వర్గాలను ఆకట్టుకునే విధంగా చేశామని.. ఇండియా జనాభాలో యువత ఎక్కువ.. రానున్న రోజుల్లో మిగతా దేశాల కంటే ఇండియా యువ భారత్‌గా ఉంటుందన్నారు. చైనా అప్పట్లో తీసుకున్న విధానం వల్ల ఇప్పుడు సంపద ఉన్నా జనాభా పరంగా చైనా ఇబ్బంది పడుతోంది .. మనం కూడా జనాభా విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లల్ని బాగా చదివిస్తే వారు ప్రపంచానికి ఆస్తి అవుతారన్నారు. అందుకోసమే మేం తల్లికి వందనం కార్యక్రమం తీసుకు వచ్చాం తల్లికి, పిల్లలకు మధ్య అనుబంధాన్ని పెంచడానికి ఉపయోగ పడుతుందన్నారు. పూర్ టు రిచ్ అర్థం చేసుకోవడ కష్టమే..కానీ కష్టపడితే అద్భుత ఫలితాలు సాధ్యమని అన్నారు. మినీ మేనిఫెస్టోలో పెట్టిన పూర్ టు రిచ్ విధానం వినూత్నమైందని..ప్రజలు, ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్యమే పీ4 విధానం అని వివరించారు. పేదలకు ఇప్పుడు రోజుకు రూ.150 మాత్రమే వస్తోందని.. సంపద సృష్టి ద్వారా పేదరికం పోగొట్టాల్సి ఉందన్నారు. పూర్ టు రిచ్ అర్థం చేసుకోవడం కొంచెం కష్టం కానీ.. కష్టమైన ఆచరణలో అద్భుత ఫలితం ఇస్తుంది ఇస్తుందన్నారు. మహిళలకు ఇప్పటివరకు 4 పథకాలే ప్రకటించాం..మహిళలకు వీలైనన్ని ఎక్కువ పథకాలకోసం ఆలోచిస్తున్నామన్నారు. మహిళల భాగస్వామ్యంతో కుటుంబం.. సమాజం బాగుపడేలా చూస్తామన్నారు. కట్టెల పొయ్యిపై మా అమ్మ పడిన కష్టాలు ఎన్నో చూశా.. మా అమ్మ కష్టాలు చూసే ఆనాడు దీపం పథకాన్ని తీసుకొచ్చామన్నారు. పెరిగిన ధరలతో మళ్లీ కట్టెల పొయ్యికి పరిమితమయ్యేలా ఉన్నారు అందుకే ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. మహిళా శక్తి అనేది ఎప్పుడూ నిర్లక్ష్యానికి గురవుతూ వస్తోందని.. అమెరికాకు ఇప్పటివరకూ మహిళా అధ్యక్షురాలు కాలేదన్నారు. మినీ మేనిఫెస్టో మహాశక్తి పేరిట మహిళలకు ప్రాధాన్యమిచ్చామన్నారు.

## అసత్య ప్రచారంపై లోకేశ్ న్యాయపోరాటం

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వనున్నారు. ఆ కారణంగా 13, 14 తేదీలలో యువగళం పాదయాత్రకు బ్రేక్ పడనుంది. తనపైనా, తన కుటుంబంపైనా అసత్య ఆరోపణలని ప్రచారం చేస్తున్న వైసీపీ నేతల ఫేక్ ప్రచారంపై యువనేత నారా లోకేశ్ న్యాయపోరాటం మొదలుపెట్టారు. గతంలో తప్పుడు వార్తలు రాస్తూ, తనని అప్రతిష్టపాలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న సాక్షిపై పరువునష్టం దావా వేయాలని నిర్ణయించారు. అనంతరం వైసీపీ నేతలు, సోషల్ మీడియా బాధ్యులు కూడా తనని టార్గెట్ చేస్తూ చేసిన అసత్య ప్రచారంపై క్రిమినల్ కేసులు దాఖలు చేశారు. వైసీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్, ఏపీ ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ఏపీ ప్రభుత్వ చీఫ్ డిజిటల్ డైరక్టర్ గుర్రంపాటి దేవేందర్ రెడ్డి, వైసీపీ ఎమ్మెల్సీ పోతుల సునీతలపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళగిరి మెజిస్ట్రేట్ కోర్టులో క్రిమినల్ కేసులు దాఖలు చేశారు. లోకేశ్ పిన్ని కంఠమనేని ఉమామహేశ్వరి అనారోగ్య సమస్యలతో బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ ఆత్మహత్యపై వైసీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుర్రంపాటి దేవేందర్ రెడ్డి లోకేశ్‌పై సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేశారు. ఉమామహేశ్వరి మరణానికి జూబ్లీ రోడ్డు నెం.45 సర్వే నెం.273, 274, 275, 276 లలోని 5.73 ఎకరాల భూమి వివాదమే కారణం అంటూ తన సోషల్ మీడియా ఖాతాల ద్వారా విషప్రచారం చేశారు. అయితే ఆ వివాదం, ఆ సర్వే నంబర్లూ ఫేక్ అని తేలింది. అయినా గుర్రంపాటి దేవేందర్ రెడ్డి మరో కట్టుకథ అల్లి ప్రచారంలో పెట్టారు. హెరిటేజ్‌లో రూ.500 కోట్ల పెట్టుబడులు పెట్టిన ఉమామహేశ్వరిని మోసం చేయడంతో ఆమె ఆత్మహత్య చేసుకుందని తప్పుడు రాతలు రాశారు. తప్పుడు రాతలపై గుర్రంపాటి దేవేందర్ రెడ్డికి తన లాయర్ దొద్దాల కోటేశ్వరరావు ద్వారా నోటీసులు పంపారు. గుర్రంపాటి దేవేందర్ రెడ్డి వైసీపీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్, ఏపీ ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ఏపీ ప్రభుత్వ చీఫ్ డిజిటల్ డైరక్టర్‌గా పనిచేస్తుండడంతో ఆయా కార్యాలయాలకు నోటీసులు పంపగా.. వారు నిరాకరించారు. చివరకి గుర్రంపాటికి వాట్సప్ ద్వారా నోటీసులు పంపారు.

## అలిపిరి మెట్ల వద్ద ఘనంగా మెట్లోత్సవం

తిరుపతి, జూలై 12 (మనం న్యూస్): కలియుగ శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి మహనీయులు పయనించిన బాటలో తిరుమలకు చేరుకుంటే మోక్షం లభిస్తుందన్న నమ్మకంతో తిరుపతి అలిపిరి మెట్ల వద్ద నిర్వహించే మెట్లోత్సవాన్ని బుధవారం వైభవంగా ప్రారంభించారు. దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ఆనందతీర్థాచార్యులు, శ్రీనివాసులు కలిసి మెట్లపూజ నిర్వహించి మెట్లోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ పూర్వం పురందరదాసులు, వ్యాసరాజ యతీశ్వరులు, అన్నమాచార్యులు, కృష్ణదేవరాయలు లాంటి మహనీయులు భక్తిప్రపత్తులతో తిరుమల కొండలను అధిరోహించి స్వామివారి వైభవాన్ని దశదిశలా వ్యాప్తి చేశారని వివరించారు. అలాంటివారి అడుగుజాడలలో నడిచి ఆ దేవదేవుని కృపకు అందరూ పాత్రులు కావాలనే తలంపుతో టీటీడీ మెట్లోత్సవాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. ఇలాంటి మెట్లోత్సవంలో పాల్గొనడం ఎంతో పుణ్యఫలమన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన సభ్యులు తమ ప్రాంతాలకు వెళ్లి భక్తజనావళికి సనాతన ధార్మిక అంశాలపై శిక్షణ ఇస్తారని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి 3,500 మందికిపైగా భజనమండళ్ల సభ్యులు భజనలు చేసుకుంటూ తిరుమలకు చేరుకున్నారు.

## వాలంటీరు వ్యవస్థకు అధిపతి ఎవరు?

తాడేపల్లిగూడెం, జూలై 12 (మనం న్యూస్): పవన్ కల్యాణ్ చేపట్టిన రెండో విడత వారాహి యాత్ర తాడేపల్లిగూడెం చేరుకుంది. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ప్రమాణస్వీకారం రోజు జగన్ నన్ను ఆహ్వానించారు. ప్రత్యర్థులుగా ఉన్నందున రాలేనని ఆరోజు చెప్పా. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ఉంటానని చెప్పా. జగన్‌ను వ్యక్తిగతంగా నేను ఎప్పుడూ విమర్శించలేదు. మేం ఎప్పుడూ సీఎం జగన్ సతీమణిని వివాదాల్లోకి లాగలేదు. కానీ, జగన్ నీకు సంస్కారం లేదు. సీఎంగా ఉండే అర్హత లేదు. వాలంటీరు అంటే జీతం ఆశించకుండా పనిచేసే వ్యక్తి. వాలంటీర్ల కేంద్రం హైదరాబాద్ నానక్రామ్గూడలో ఉంది. ఆంధ్రప్రదేశ్ డేటా మొత్తం నానక్రామ్గూడలోనే ఉంది. నానక్‌రామ్‌గూడలోని ఓ ఏజెన్సీకి ఏపీ ప్రజల సమాచారం ఎందుకు ఇచ్చారో జగన్ సమాధానం చెప్పాలి. అందులో పనిచేస్తున్న 700 మందికి ఎవరు జీతాలు ఇస్తున్నారు? వాలంటీర్లపై నాకు వ్యక్తిగతంగా ద్వేషం లేదు. వ్యవస్థ పనితీరు గురించే మాట్లాడుతున్నా. ఎర్రచందనం రవాణాలో, మద్యం అక్రమ రవాణాలో, దోపిడీ ఘటనల్లో కొందరు వాలంటీర్లు పట్టుబడ్డారు. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు? ఆడపిల్లలు లొంగకపోతే పథకాలు తొలగిస్తామని భయపెడుతున్నారు. రెడ్ క్రాస్‌కు దేశంలో రాష్ట్రపతి, రాష్ట్రంలో గవర్నర్ హెడ్‌గా ఉంటారు. జగన్.. నీ వాలంటీరు వ్యవస్థకు ఎవరు అధిపతి? వాలంటీర్లు అనేక చోట్ల ప్రజలను వేధిస్తున్నారు. తిరుపతిలో ఎర్రచందనం రవాణాలో వాలంటీర్లు పట్టుబడ్డారు. నేరం చేసిన వాలంటీర్లకు భయం లేదు. మా జగనన్న నేరం చేసి జైల్లోకి వెళ్లి వచ్చేశాడు. మేం కూడా జైలుకెళ్లొచ్చి నాయకులవుతామనే ధీమాతో ఉన్నారు. జనవాణి ప్రారంభించేందుకు వాలంటీర్లే కారణం. వాలంటీరు వేతనం రోజుకు రూ.164.38 అంటే ఉపాధి హామీ కూలీ వేతనం కంటే తక్కువే. వాలంటీరు జీతం భూమ్ భూమ్‌కి తక్కువ.. ఆంధ్రా గోల్డ్‌కి ఎక్కువ. మద్యపాన నిషేధం అని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్.. ఇప్పటి వరకు రూ.1.35లక్షల కోట్ల మద్యం అమ్మారు. ఆడబిడ్డల తాళిబొట్లు తెగిపోతే జగన్ ముఖంలో నవ్వు వస్తుంది. ఆడబిడ్డల మానప్రాణాల



సంరక్షణే జనసేన విధానం.మహిళలు కోరుకున్న చోట మద్య నిషేధం అమలు చేస్తాం. మద్యం వల్ల మహిళలకు ఇబ్బంది ఉండదని హామీ ఇస్తున్నా'' అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 'సరిగ్గా చదువుకోలేదు కాబట్టే వాలంటీరు అంటే ఏంటో జగన్‌కు తెలీదు. స్కూల్లో పేపర్లు ఎత్తుకొచ్చావు.. నీకేం తెలుస్తుంది వాలంటీరు అంటే . పోలవరం కట్టలేరు.. కనీసం ఎర్రకాలువ గండ్లు కూడా పూడ్చలేరా? రాష్ట్రానికి పరిశ్రమలు రానివ్వరు.. ఉపాధి కల్పించరు. ఉపాధి లేకుంటే యువత ఎక్కడికి వెళ్తారు?. మీలా దోచుకున్న డబ్బు లేదు.. మేం ఇక్కడే బతకాలి. అంగన్వాడీలకు జీతం పెంచుతామని మీరే హామీ ఇచ్చారు. తెలంగాణ కంటే ఎక్కువే ఇస్తామని మీరే చెప్పారు. ఆందోళనకు దిగిన అంగన్వాడీలపై దాడి చేయడం దారుణం. జగన్ తీసుకునే లంచాలకు పర్యవేక్షకులు ఎవరు? దేశంలోని ప్రముఖ నటుల్లో నేను కూడా ఒకడిని.. రాజకీయాల్లోకి వచ్చే అవసరం నాకు ఉందా? పూర్తిగా సినిమాల్లో ఉంటే ఏటా రూ.వెయ్యి కోట్లుపైనే వస్తాయి. ప్రజలకు ఉపాధి, భద్రత కోసమే రాజకీయాల్లోకి వచ్చా. నా భార్యను ఎవరితోనో తిట్టించుకోవాల్సిన అవసరం నాకు లేదు. విప్లవకారుడు రాజకీయ నాయకుడైతే ఎలా ఉంటుందో చూపిస్తా. నోటిని అదుపులో పెట్టుకోవాలని జగన్‌కు ఆయన సతీమణి భారతి చెప్పాలి. తల్లి, చెల్లిపై గౌరవం లేని వ్యక్తి జగన్. ముష్కరులు, నేరగాళ్లతో పోరాడుతున్నా. సొంత బాబాయిపైనే గొడ్డలి వేటు వేసిన వ్యక్తులు వీరు.వచ్చే ఎన్నికల తర్వాత మన ప్రభుత్వమే వస్తుంది. ధర్మం ఎటువైపు ఉంటే గెలుపు అటువైపే ఉంటుంది. స్థిరమైన ప్రభుత్వం ఇవ్వాలనేదే నా ఉద్దేశం'' అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

### సీఎం పదవికి జగన్ అనర్హుడు...

బహిరంగ సభలో సీఎం జగన్ పై సీరియస్ వ్యాఖ్యలు చేశారు. సీఎం పదవికి జగన్ అనర్హుడు కూడా అని విమర్శించారు. జగన్ ఒక సంస్కారహీనుడు అని అన్నారు. తాను ప్రజా సమస్యలపై మాట్లాడితే... జగన్ తన ఇంట్లో కుటుంబ సభ్యులపై ప్రస్తావించడం సమంజసం కాదని ధ్వజమెత్తారు. అలాగే జనసేన వీర మహిళలను సోషల్ మీడియాలో వేధింపులకు గురి చేయటం ఏమాత్రం తగదని మండిపడ్డారు. తాడేపల్లిగూడెంలో సరైన రోడ్లు లేవని ప్రభుత్వంపై సీరియస్ వ్యాఖ్యలు చేశారు. ఎర్రకాలువకి 50గండ్లు పడ్డాయి. 30 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే అది పూర్తయిపోతుంది. పోలవరాన్ని పూర్తి చేయలేవు. కనీసం ఎర్రకాలువ గండ్లు కూడా పూర్తి చేయలేవా అంటూ సీఎం జగన్ ను పవన్ కళ్యాణ్ విమర్శించారు.ప్రజల బతుకుల మీద చెత్త పన్ను వేసే.నీదొక చెత్త ప్రభుత్వం, నువ్వు చెత్తలో చెత్త ముఖ్యమంత్రివి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తిరుపతి అభివృద్ధి పథంలో దూసుకెలుతున్నది

- ఎమ్మెల్యే భూమన





తిరుపతి కార్పొరేషన్, జూలై 12, మనం న్యూస్ : పవిత్ర పుణ్యక్షేత్రంలో ఈరోజు తిరుపతి పట్టణమంతా అభివృద్ధి పదంలో దూసుకుపోతున్నదని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. తిరుపతి పరిధిలోని ఆటోనగర్, రాయల్ నగర్లో రెండు నూతన సీసీ రోడ్లను తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణతో కలిసి సిసి రోడ్లకు పూజలు నిర్వహించి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ తిరుపతి పవిత్ర పుణ్యక్షేత్రంలో ఈరోజు పట్టణమంతా అభివృద్ధి పథంలోకి దూసు కెళుతున్నదని, ఎక్కడ చూసినా రహదారుల నిర్మాణం అద్భుతంగా జరుగుతున్నదన్నారు. రహదారుల నిర్మాణమే కాకుండా ఆ రహదా రులకు మహనీయుల నామాలను కూడా వినూత్నంగా, సంస్కృతి ప్రతిబింబించే విధంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ఎనలేని సేవలు చేసిన మహానుభావుల పేర్లను కూడా ఆ కొత్త రహదారు లకు పెట్టడం జరుగుతుందన్నారు. ఆటోనగర్ ప్రాంతం లో బుధ వారం ప్రారంభించిన పెద్ద రహదారికి ఘట్టి దేవర యాదవ రాయ ల్ మార్గంగా నిర్ణయించడం జరిగిందన్నారు. 11వ శతాబ్దంలో తిరుపతి పట్టణానికి శంకుస్థాపన జరిగినప్పుడు రామాను జాచార్యుల వారిని ఈ ప్రాంతానికి పిలిపించినటువంటి ఈ ప్రాంత సామంత రాజు ఘట్టి దేవర యాదవ రాయాలని ఎమ్మెల్యే భూమన పేర్కొన్నారు. తిరుమల కొండ అభివృద్ధికి అలాగే అర్చక వ్యవస్థ స్థిరీకరించడానికి రామానుజాచార్యుల వారితో పాటు అత్యంత భూమిక పోషించినటువంటి వ్యక్తి ఘట్టి దేవర యాదవ రాయాలని భూమన తెలిపారు. అదేవిధంగా 18వ డివిజన్ రాయల్ నగర్లో 70 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారం భించి ప్రజలకు అందుబా టులోకి తేవడం జరిగిందన్నారు. ప్రజల కు ఏ చిన్న అసౌకర్యం కలగకుండా అభివృద్ధి అంతా కూడా తిరు పతి మున్సిపల్ కార్పొ రేషన్ భుజాన వేసుకొని అభివృద్ధి కార్య క్రమాలతో పాటు సంస్కృతిని, ఆచారాలను పరిరక్షించే బాధ్య తలు కూడా మున్సిపల్ కార్పొరేషన్ స్వీకరించి నెరవేరుస్తున్న దన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత మాట్లాడుతూ నగర పరిధిలోని 18వ డివిజన్ ఆటోనగర్లో 90 లక్షలతో సిసి రోడ్డును అదే విధంగా 18వ డివిజన్ రాయల్ నగర్లో 70 లక్షలతో సిసి రోడ్లను ప్రజలకు అందుబా టులోకి తీసుకురావడం జరిగిందన్నారు. తిరుపతి నగరంలో మరి కొన్ని రహదారులను కూడా పూర్తిచేసి త్వరలో అందుబా టులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో 2వ డివిజన్ కార్పొరేటర్ ఉమాఅజయ్, 18వ డివిజన్ కార్పొరేటర్ సూ లోచనాశేఖర్ రెడ్డి, ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు అజయ్ కుమార్, శేఖర్ రెడ్డి, టౌన్ బ్యాంక్ వైస్ ఛైర్మెన్ వాసు యాదవ్, డైరెక్టర్లు మబ్బు నాధమునిరెడ్డి, మాకం చంద్ర, అమరనాథ్ రెడ్డి, బ్రహ్మానంధ రెడ్డి, వంశీ, వీరప్ప, మునిసిపల్ ఇంజనీర్లు చంద్ర శేఖర్, వెంకట్రామిరెడ్డి, డిఈలు విజయకుమార్ రెడ్డి, మహేష్, కాంట్రాక్టర్లు రవిచంద్రా రెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## పది తలల ఆకారంతో తయారుచేసిన జగన్ మోహన్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

- అడ్డుకున్న పోలీసులు





శ్రీకాళహస్తి, జూలై 12, మనం న్యూస్: జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మను రాష్ట్ర వ్యాప్తం గా వాలంటీర్ల ముసుగులో వైసీపీ కార్యకర్తలు దగ్గం చెయ్యడాన్ని నిరసిస్తూ బుధవారం శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పెళ్లి మండపం వద్ద జగన్ రెడ్డి దిష్టి బొమ్మను తగ్గం చెయ్యడానికి వెళ్తుండగా పోలీసులు ప్రివెంటివ్ అరెస్టు పేరుతో హౌస్ అరెస్టు చెశారు. నిన్న పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మను దగ్ధం చెయ్యడానికి అనుమతించిన పోలీసులు జనసేన కార్యక్రమానికి ఆటంకాలు పెట్టడం, అడ్డుకోవడం ప్రజాస్వామ్యంలో పోలీసులు ప్రతిపక్ష పార్టీల నిరసన తెలిపే హక్కులను కాలరాయడ మేనని వినుత ధ్వజమె త్తారు. శాంతియుతంగా రాజ్యాంగ బద్దంగా నిరసన తెలపడం పోలీసులు అడ్డుకోవడం హేయమైన చర్యఅ న్నారు. స్థానిక ఎమ్మెల్యే మధుసూధన్ రెడ్డి బర్త్ డే పార్టీ చేసుకోవ డానికి ఇచ్చిన అనుమతి జన సేన పార్టీ నిరసన తెలపడానికి ఎందు కు ఇవ్వరని ప్రశ్నించారు. వినుత ఇంటి కాంపౌండ్ లోపలకి పోలీసు లు వచ్చి పార్టీ కార్యకర్తలను ఆధార్‌కార్డులు చూపాలని అడగడం వివాదానికి దారి తీసింది. పోలీసులు హౌజ్ అరెస్టు చేయడంతో వినుత ఇంటి వద్ద జగన్ రెడ్డి 10 తలలతో రావణాసురుడి ఆకారం లో చేసిన దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.శ్రీకాళహస్తి పట్టణంలోని పెళ్ళిమండపం వద్ద నిరసన చెయ్యడానికి చేరుకున్న కొంత మంది జనసేన పార్టీ నాయకులు కొట్టే సాయి ప్రసాద్‌ని , జనసైనికులను పోలీసులు అరెస్టు చేసి పట్టణ ఒకటవ పోలీస్ స్టేషన్‌కి తరలిం చడాన్ని వినుత కండించారు.

## స్కావెంజర్స్ కాలనీ ప్రజలకు న్యాయం చేయకుంటే పోరాటమే

- జనసేన పార్టీ హెచ్చరిక..




తిరుపతి , జూలై 12, మనం న్యూస్: తిరుపతి గాడ్ ఫాదర్ గా వెలుగొందిన పిఎస్ గురువారెడ్డి ఏడు దశాబ్దాల క్రితం మున్సిపల్ కార్మికులకు స్కావెంజర్స్ కాలనీ (హరి శ్చంద్ర స్మశాన వాటిక వద్దనున్నది) నిర్మిస్తే ఆ పురాతన వాడలో నగరంలో మొత్తం చెత్తను నిర్మూలించే పారిశుధ్య కార్మికులు నివాసాలు ఉన్నారని, చివరికి చిన్నపాటి వర్షం వచ్చిన ఆ చెత్త మురుగు నీటిలో ఘోరమైన దుస్థితిలో స్థానిక ప్రజలు జీవిస్తున్నారని వీరికి న్యాయం జరిగే వరకూ తాము పోరాటం చేస్తామని జనసేన పార్టీ నేతలు కిరణ్ రాయల్ , రాజారెడ్డి , మధుబాబులు హెచ్చరించారు. బుధవారం తిరు పతి ప్రెస్క్లబ్లో మీడియా ముందు వీరు మాట్లాడుతూ జనం తో జనసేన మూడవరోజు కార్యక్రమంలో భాగంగా తాము లీలామహల్ సమీపంలోని మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల నివాసాల 33వ వార్డులో పర్యటించామన్నారు. విధి నిర్వ హణలో మొత్తం చెత్తను సేకరించే వీరినివాసాలలో చెత్త పేరు కుపోవడం బాధాకరమని ఈ కార్మికుల్ని స్థానిక ప్రజలను అవి లాలకు తరలించాలని కుట్రను మానుకోవాలని అధికారులను హెచ్చరించారు.

## కుప్పంలో సాధికార సమితి సమావేశం

- నాయి బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు వైద్యం శాంతారాం




కుప్పం, జూలై 12, మనం న్యూస్: కుప్పం మునిసి పాలిటీ కి సంబంధించి సాధికార సమితి సమావేశండీకే పల్లి పార్క్ పక్కన ఉన్న నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ నందు జరిగినది ,సమావేశం నందు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు చేసిన అన్యాయాల గురించి, ద్రోహాలు గురించి చర్చించడం జరిగినది ,ఎమ్మెల్సీ ఇస్తామని మోసం చేసిన ప్రభుత్వం జగన్ ప్రభుత్వం, 610 దేవస్థానాల్లో డైరెక్టర్ పోస్టులో ఇస్తామని ఆర్డినెన్స్ తెచ్చి ఇంతవరకు ఒక్క డైరెక్టర్ పదవిని కూడా ఇవ్వలేదు ,అదేవిధంగా కార్పొరేషన్ రుణాలు ఇవ్వకుండా మోసం చేశాడు, ఆదరణ పథకం నిలిపివేశాడు, 200 యూనిట్లు ఫ్రీ అని చెప్పి ఇవ్వకుండా మోసం చేశాడు, నియోజకవర్గంలో అమ్మఒడి పథకం మా నాయి బ్రాహ్మణు లకు ఎవరికి ఇవ్వలేదు, ఆదరణ పథకం ఎవరికి అందు కుండా మోసం చేసిన ప్రభుత్వం జగన్ ప్రభుత్వం, అదే గత చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో 130 కోట్లు మా నాయి బ్రాహ్మణులకు సబ్సిడీ లోన్లు రూపంలో ఇవ్వడం జరిగింది, ఆదరణ పథకంలో 90శాతం మంది నాయి బ్రాహ్మ ణులు లబ్ది పొందారు, స్వతంత్రం వచ్చినప్పుడు నుండి ఇంతవరకు జగన్ ప్రభుత్వం మా నాయి బ్రాహ్మణులకు చేసిన మోసం ఏ ప్రభుత్వము చేయలేదు, జగన్ని ఈ ఎన్నికల్లో ఇంటికి పంపియడం ఖాయం అని నాయి బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు వైద్యం శాంతారాం నాయి బ్రాహ్మణ సమావేశంలో తెలిపారు, ఈ సమావేశంలో కుప్పం ఇంచార్జ్ పిఎస్ ముని రత్నం సార్ , చిత్తూరు జిల్లా సాధికార సమితి సుబ్ర హ్మణ్యం, నియోజకవర్గ సాధి కార సంస్థ సభ్యులు నాలుగు మండలాలకు సంబంధించిన నాయి బ్రాహ్మణ సంఘం ముఖ్య నాయకులు నాయి బ్రాహ్మణులం దరూ పాల్గొని పాల్గొన్నారు.

# జగనన్న సురక్షతో.. ప్రజల వద్దకే పాలన

- ప్రతి పంచాయతీకి.. రూ.1 కోటికి పైగా నిధులు
- అభివృద్ధికి చిరునామాగా చంద్రగిరి
- ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
- ప్రజల కోసమే ప్రభుత్వం వినూత్న ఆలోచన
- తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ బాలాజీ
- దరఖాస్తుదారులకు 881 సర్టిఫికెట్ల జారీ





తిరుపతి రూరల్, జూలై 12, మనం న్యూస్: ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన దిశగా జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తిరుపతి రూరల్ ఎంపీపీ, 2024 ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తిరుపతి రూరల్ మండలం పరిధిలోని యోగిమల్లవరం, గొల్లపల్లి పంచాయతీలలో జగనన్న సురక్ష కార్యక్ర మాన్ని నిర్వహించారు. తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ బాలాజీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం వినూత్న ఆలోచనలు చేస్తోందన్నారు. గతంలో ప్రజలు కార్యాలయా లు, అధికా రుల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. కానీ, నేడు వాలంటీర్ ప్రతి ఇంటికి వచ్చి ప్రతి కుటుంబానికి అవసరమైన ధరకాస్తులు చేయించి సర్టిఫికెట్లు జారీకి చర్యలు చేపట్టారని వివరించారు. ప్రజలు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దరఖా స్తుదారులకు 881 సర్టిఫికెట్లు జారీ చేశారు. మోహిత్ రెడ్డి మాట్లా డుతూ.. సిఎం జగనన్న పాలనలో ప్రజలకు ఆర్థిక భరోసా లభిస్తోం దన్నారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాయని వెల్లడించారు. మెరుగైన విద్య, వైద్యం, మెండుగా ఉద్యోగ అవకాశాలు కల్పిం చార న్నారు. వివిధ పథకాల అమలుతో బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో ఆత్మస్థైర్యాన్ని నింపారని తెలిపారు. జగనన్న అమ్మఒడి, వసతి దీవెన, చేదోడు, తోడు, వైఎస్ఆర్ చేయూత వాహన మిత్ర, ఈబీసీ నేస్తం వంటి పథకాలు అమలుతో ఇతర రాష్ట్రాలకు ఏపీ ఆదర్శంగా నిలుస్తోం దన్నారు. రాజధాని ప్రాంతానికి కేంద్రీకృతమైన సచివాలయ వ్యవస్థను గ్రామాల్లోకి తీసుకొచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. పాలన వికేంద్రీకరణతో సమర్థవంతమైన పాలన అందిస్తు న్నారని వివరించారు. ప్రసంగం ప్రారంభంలో ఈ సభకు విచ్చేసిన అక్క, చెల్లెమ్మలు, అన్న, దమ్ముళ్ళకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను అంటూ వ్యాఖ్యానించారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరంగా శ్రమిస్తున్న సీఎం జగనన్న పాలనలో పనిచేయడం అదృష్టంగా భావి స్తానన్నారు. భావి తరాల ఉజ్వల భవిష్యత్తు కోసం పరితపిస్తున్న మన సీఎం జగనన్నను మరో మారు ఆశీర్వదించాలని కోరారు. అభివృద్దే అజెండాగా.. చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రతి పంచాయతీకి.. రూ.1 కోటికి పైగా నిధులు వెచ్చించామన్నారు. అభివృద్ధికి చిరునామాగా చంద్రగిరి నియోజకవర్గం నిలుస్తోందన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అంకిత భావంతో ప్రజలకు సేవ చేశారని కొనియాడారు. తన యుడిగా ఆయన అడుగు జాడల్లో నడుస్తున్నందుకు గర్వంగా ఉంద న్నారు. ప్రజలకు సేవ చేయడం నా బాధ్యతగా భావిస్తానన్నారు. గడప గడపకు మహా పాదయాత్ర కార్యక్రమంలో ప్రతి ఇంటిలో అపూర్వ స్వాగతం లభిస్తుందన్నారు. చేసిన అభివృద్దే ప్రజల అభిమానానికి కారణమన్నారు. అభివృద్ధి ఎక్కడా.. అని విమర్శలు చేసే వారికి ఆయా పంచాయతీ ప్రజలే సమాధానం చెబుతారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో సర్టిఫికెట్లు కావాలంటే జన్మభూమి కమిటీలకు ఎంతో కొంత ముట్ట చెప్పాల్సిన పరిస్థితి నెలకొనేదని అన్నారు. నేడు ప్రజల వద్దకు వెళ్ళి వారికి కావాల్సిన సర్టిఫికెట్లను పైసా ఖర్చు లేకుం డా పారదర్శకంగా జారీకి ప్రభుత్వం చొరవ తీసుకుందన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం జగనన్న 175 స్థానాల్లో విజయం సాధించి చరిత్ర సృష్టిస్తారని ధీమా వ్యక్తం చేశారు. సీఎం, ఎమ్మెల్యే చెవిరెడ్డి ఆదర్శంగా ప్రజా సేవకు పునరంకితమవుతమన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, యశోద, ఎంపిడిఓ వెంకట నారాయణ, తహశీల్దార్ చంద్రమోహన్, ఎంపీటీసీ, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## కుప్పంలో పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం





కుప్పం, జూలై 12, మనం న్యూస్ : కుప్పం మునిసి పాలిటీకి సంబంధించి జనసేన పార్టీ అధ్యక్షు లు వారి ఆదేశాను సారం కుప్పం నియోజ కవర్గంలో జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసినారు వైసీపీ పార్టీ ముసుగులో వాలంటీర్లను రెచ్చగొట్టి పవన్ కళ్యాణ్ ఫోటోలను తగులబెట్టినందుకు ఖండిస్తూ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు నరేష్ పిలుపు మేరకు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి దిష్టి తీయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ద్రావిడ విశ్వవిద్యాలయంలో నూతన విద్యా విధానంపై ఒరియంటేషన్



కుప్పం, జూలై 12, మనం న్యూస్ : ద్రావిడ విశ్వవిద్యాలయం ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ (ఐక్యూఏసీ) ఆధ్వర్యంలో వర్శిటీ లోని అధ్యాపక సిబ్బందికి నూతన జాతీయ విద్యా విధానం – 2020'' అమలుపై ప్రత్యేక ఓరియెంటేషన్ లెక్చర్ను నిర్వహించారు. వర్శిటీలోని ఎమెనో సెమినారు హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్శిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ, విశిష్ట అతిథిగా రాయలసీమ యూనివర్శిటీ మాజీ వైస్-ఛాన్సలర్, యునివ ర్శిటీ ఆఫ్ హైదరాబాద్ మాజీ యుజిసిబ్యూహ్యూమన్ రిసోర్స్ డెవల ప్మెంట్ సెంటర్ డైరెక్టర్ ఆచార్య వై.నరసింహులు, అతిథులుగా వర్శిటీ రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ ఆచార్య ఎ.కె.వే ణుగోపాల్ రెడ్డి, అధ్యక్షులుగా వర్శిటీ డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య వల్లూరు లోకనాథం, ప్రత్యేక అతిథిగా వర్శిటీ న్యాక్ కోఆర్డినేటర్ ఆచార్య ఎం.ఎన్. వెంకటేషలు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆచార్య వై.నరసింహులు మాట్లా డుతూ... భారతదేశం అత్యంత యువత కలిగిన దేశమని.. అనేక దేవాలలలో మనవారు అనేక ఉన్నత స్థానాలను అలంకరించారని తెలు పుతూ.. రాబోవు తరాల వారికి అనుకూలమైన విద్యా వ్యవస్థను నిర్దేశిం చేది నూతన జాతీయ విద్యా విధానం 2020 అని తెలియ జేవారు. అందుకు తగినట్లుగా ఉపాధ్యాయులు తమ నైపుణ్యా లను పెంపొందిం చుకోవాలని పేర్కొన్నారు. కోవిడ్ కష్టకాలంలో ఉపా ధ్యాయులు అంతర్జాలం సహాయంతో, స్మార్ట్ ఫోన్ల వినియోగంతో విద్యా బోధనలు ఎలాగైతే చేశారో.. రాబోవు తరాలు ఉపాధిని పొందేందుకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులలో పెంపొందించేందుకు డైరెక్ట్ టీచింగ్ మరియు ఆన్లైన్ టీచింగ్ చేసే ప్రక్రియలో బ్లెండిరగ్ లెర్నింగ్ మాధ్య మాన్ని ఎంచుకోవాలని సూచించారు. అంతర్జాల వ్యవస్థ ప్రస్తుత తరా న్ని తరగతి గదిగే పరిమితం చేయకుండా వారు ఉత్సాహంగా పాఠ్యాం శాలు నేర్చుకోవడంతో పాటు ఎక్కువకాలం గుర్తించుకుని రాబోవు కాలానికి ఉపాధి మార్గాలను ఎంచుకునే విధంగా స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్లను మన కరికులంలో పొందుపర్చుకోవాలని సూచించారు. కోవిడ్కి ముందు సాదారన ఫోన్ల వాడకం తగ్గి ఎక్కువ శాతం స్మార్ట్ ఫోన్లను ఎలాగైతే వాడటం నేర్చుకున్నామో అదేవిధంగా ఉపాధ్యా యులు కొత్త విధానాలలో బోధించడం వలనే విద్యార్థులు ఎక్కువ ఆసక్తిని కనబరుస్తారని, వారికి స్వేచ్ఛ, సబ్జెక్టు ఎంపిక చేసుకునే అవకావం ఇవ్వటం వలన వారిలో మేధస్సు పెంపొందించుకోవచ్చని తెలిపారు. సాంప్ర దాయ బద్ధమైన డిగ్రీలతో పాటు, నిరంతరం నేర్చుకునేందుకు వీలున్న ఆన్లైన్ కోర్సులని కూడా ఈ సంప్రదాయ డిగ్రీల తో సమానంగా పరిగణించ బడటం వలన రాబోవు రోజుల్లో విద్యా వ్యవస్థలని సమూలంగా తుడిచి పెట్టకుపోయే ప్రమాదం ఉంద న్నారు. కావున విద్యార్థులకు కావాల్సిన నాణ్యమైన విద్యను అందించే ఆలోచనలు ఉపాధ్యాయులు చేస్తేనే మనగలుగుతామని తెలిపారు. జాతీయ విద్యా విధానం 2020 గురించి విపులంగా అనేక సంబంధిత విషయాలను గురించి తెలియ జేశారు. వర్శిటీ వీసీ ఆచార్య తుమ్మల రామకృష్ణ మాట్లాడుతూ... 21వ శతాబ్దం వేగంగా పరిగెడుతోందని.. మన బోధనలు, విద్యా విధానాలు ఎలా ఉన్నాయో గమనించి.. వాటి వైపు పరుగులు తీయాల్సిన అవస రం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితులకు తగినట్లుగా బోధనా పద్ధతులను ప్రతి ఒక్క అధ్యాపకుడు మార్చుకోవాలని సూచించారు. రెక్టార్ ఆచార్య టి.అనురాధ మాట్లాడుతూ... నూతన జాతీయ విద్యా విధానంలో ఉన్నత విద్యలో ఒక సంవత్సరం అధ్యయనం పూర్తి చేసిన తర్వాత ఒక సర్టిఫికేట్, రెండు సంవత్సరాలు చదువు పూర్తయిన తర్వాత డిప్లొమా సర్టిఫికేట్, మూడు సంవత్సరాలు ప్రోగ్రామ్ పూర్తైన తర్వాత బ్యాచిలర్ డిగ్రీ సర్టిఫికేట్, నాలుగు సంవత్సరాలు పూర్తైన తరు వాత మల్టీడిసిప్లినరీ బ్యాచిలర్ డిగ్రీలను అందించడం జరుగుతుం దన్నారు. ఎన్ఈపీ-2020 ద్వారా భారతదేశ విద్యా విధానంలో అనేక మార్పులు చెందాయని తెలిపారు. 2030 నాటికి భారతదేశ విద్యా వ్యవస్థను మార్చాలని లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. రిజిస్ట్రార్ ఆచా ర్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ భారత ప్రభుత్వం నరేంద్ర మోడి నాయకత్వంలో ఒక డాక్యుమెంట్ను తయారు చేసిందన్నారు. ఇంతకుముందు ఎన్నో డాక్యుమెంట్లు వచ్చినా ప్రస్తుతం తీసుకువచ్చిన ఎడ్యుకేషన్ పాలసీ చాలా గొప్పది.. విద్యా వ్యవస్థపై చాలా ప్రభావం చూపుతుందన్నారు. ఉపాధ్యాయుడు ప్రతి ఒక్కరూ ఈ కొత్త ఎడ్యుకేషన్ పాలసీ డాక్యుమెంట్ను తప్పక చదవా ల్సిన అవసరం ఉందన్నారు. విద్యా వ్యవస్థలో ప్రభుత్వం తీసుకువచ్చిన మార్పుల్ని ద్రావిడ వర్శిటీలో గత 20 సంవత్సరాలుగా అమలు పరుస్తోందని చెప్పుకోవ డంలో సంతోషిస్తున్నాని అన్నారు.అనంతరం వర్శిటీ అధ్యాపకులు అడిగిన ప్రశ్నలకు ఆచార్య వై.నరసింహులు తనదైన శైలిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ ఐక్యూఏసీ కన్వీనర్ ఆచార్య కె.శ్యామల, కోఆకన్వీనర్లు డా.ఎమ్.ఎస్. దుర్గాప్రవీణ్, డా.జయ లలిత, అసిస్టెంట్ డైరెక్టర్ బి.ఎన్.కళావతితో పాటు వర్శిటీ ఆచార్యులు, సహ ఆచార్యులు, సహాయ ఆచార్యులు పి ఆర్ ఓ దుర్గ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉలిక్కిపడ్డ మదనపల్లి

- మదనపల్లిలో తీవ్ర కలకలం రేపిన రైతు హత్య
- పాలు పోసి వస్తుండగా నడి రోడ్డులో కిడ్నాప్
- చిత్రహింసలు పెట్టి దారుణంగా హతమార్చిన దుండగులు
- పెనుగులాటలో పడిపోయిన మృతుడి మొబైల్ ఫోన్, చెప్పులు
- బైకును ముళ్ల పొదల్లో దాచిన అగంతకులు
- కాళ్ళు, చేతులు కట్టేసి, నోట్లో గుడ్డకుక్కి రాళ్లతో కొట్టి హత్య
- హత్యకు ఉపయోగించిన టేప్ రోల్, టవల్ లభ్యం
- హత్య ఉదంతంతో ఘటనస్థలానికి డిఎస్పీ కేశప్ప, సీఐ, ఎస్ఐలు
- అప్రమత్తమైన పోలీసులు
- బృందాలుగా ఏర్పడి విభిన్న కోణాల్లో లోతుగా దర్యాప్తు
- క్లూస్ టీం, జాగిలాలతో గాలించిన పోలీసులు
- హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి, మృతుని కుటుంబీకులను ఆరా తీసిన జిల్లా ఎస్పీ గంగాధరరావు





మదనపల్లి క్రైమ్, జులై 12, మనం న్యూస్: ఇన్నాళ్లు స్తబ్దతగా, ప్రశాంతంగా ఉన్న మదనపల్లె రూరల్ బోడిమల్లు దిన్నె మంగళవారం రాత్రి జరిగిన రైతు హత్యతో ఉలిక్కి పడింది. మదనపల్లిలో కలకలం రేపిన రైతు హత్య ఉదంతంపై పోలీసులు మృతుని కుటుంబీకుల కథనం మేరకు మదనపల్లి మండలం, కొండామరిపల్లి పంచాయతీ, బోడిమల్లు దిన్నెకు చెందిన నారెం సుబ్బ రాఘవరెడ్డి కుమారుడు ఎన్. రాజశేఖర్ రెడ్డి అలియాస్ రాజారెడ్డి(62) వ్యవసాయ పొలంలోనే ఇంటిని నిర్మించుకుని జీవనం సాగిస్తూ భార్య జ్యోతి, పిల్లలు బిందు, కీర్తిలను పోషించు కుంటున్నాడు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం గ్రామానికి వెళ్లి పాలు పోసి వస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు సుమారు 7.30 గంటల సమయంలో ఇంటికి వచ్చే దారిలో నడి రోడ్డుపై రైతును అడ్డగించి కిడ్నాప్ చేశారు. దుండగులతో పెనుగులాడిన రాజశేఖర్ రెడ్డి మొబైల్ దారిపక్కనే పడిపోయింది. చీకటి కారణంగా మొబైల్ ఫోన్, చెప్పులు దారిలో పడిపోగా రైతును కిడ్నాప్ చేసి సమీపంలోని బీడు పొలాల్లోకి ఎత్తుకెళ్లారు. ఎవ్వరికీ అనుమానం రాకుండా



ముందుగా రైతు బైకును ముళ్ల పొదల్లో దాచేశారు. రైతును పొలాల్లోకి ఎత్తుకెళ్లిన దుండగులు కాళ్ళు, చేతులు వెన క్కి కట్టేసి, నోట్లో గుడ్డలు కుక్కి రాళ్లతో తలపై కొట్టి చిత్ర హింసలు పెట్టిచం పేశారు. ఘటన స్థలంలో రైతు దుండగులతో పెనుగులాడిన ఆనవాళ్లు స్పష్టంగా వున్నాయి. సుమారు గంటకు పైగా రైతు శత్రువులతో పోరాడినట్లు తెలుస్తోంది. చివరకు వారి చేతుల్లో దారుణంగా హత్యకు గురైయ్యాడు. హత్యకు ఉపయోగించిన టేప్ రోల్ మృతుడి మెడకు చుట్టిన టవల్ అక్కడే వదిలేసిన నిందితులు రైతు చనిపోగానే సాఫీగా వెళ్లిపోయరు. హత్య వార్త తెలియగానే అఘా మేఘా లపై ఘటనస్థలానికి డిఎస్పీ బోడిమల్లు దిన్నెలో రైతు రాజశేఖర్ రెడ్డి దారుణ హత్యకు గురయ్యాడనే విషయం తెలియగానే డిఎస్పీ కేశప్ప, సీఐ సత్య నారాయణ, ఎస్ఐలు సుధాకర్, వెంకటేష్‌లు ఘటన స్థలం వద్దకు చేరుకుని వివరాలను సేకరించారు. స్థానికులను వివిధ కోణాల్లో విచారించారు. మృతుని కుటుంబీకులను స్థానికులను ఆరా తీసిన పోలీసులకు టమోటాలు కొనడానికి వచ్చామని రాజశేఖర్ రెడ్డి ఎక్కడికెళ్లాడని మృతుని భార్య జ్యోతిని అడిగినట్లు చెప్పడంతో ఈ హత్యను స్థానికులే చేశారా లేక కుటుంబ తాగాదాలు ఉండవచ్చా అన్న కోణంలో లోతుగా నాలుగు బృందాలతో దర్యాప్తు చేస్తున్నారు. జాగిలాలతో నిందితుల కోసం గాలించిన పోలీసులు హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన పోలీసులు క్లూస్ టీం, జాగిలాలతో అణువణువు గాలించారు. తమదైన శైలిలో హత్య కేసు దర్యాప్తును వేగవంతం చేశారు. మృతుని కుటుంబీకులను ఆరా తీసిన జిల్లా ఎస్పీ గంగాధరరావు మదనపల్లి బోడుమల్లు దిన్నెలో దారుణ హత్య కు గురైన రాజశేఖర్ రెడ్డి అలియాస్ రాజారెడ్డి హత్య కేసును జిల్లా ఎస్పీ గంగాధరరావు నేరుగా వచ్చి బాధితులను విచారించారు. ఇతరులతో ఏమైనా శత్రుత్వాలు, గొడవలు ఆస్తి ఇతర తగాదాలు ఏమైనా ఉన్నాయా అని తెలుసు కున్నారు. కాగా మృతుడి పెద్ద కుమార్తె బిందు పెళ్లి వ్యవహారం, వి డాకులు కోర్టుల వరకు వెళ్లిన కేసు గురించి తెలుసుకుని,ఆ కోణంలో కూడా పోలీసులు తమదైన శైలిలో విచారణ చేపట్టారు.చీమకు కూడా హాని తలపెట్టిన రాజశేఖర్ రెడ్డిదారుణ హత్యకు గురైన రాజశేఖరరెడ్డి, భార్య జ్యోతిలది చాలా నెమ్మదస్థుల కుటుంబమని గ్రామసులు తెలిపారు. చీమకు కూడా హాని తల పెట్టేవారు కారని చెప్పారు. ఇద్దరు కుమారైలు పెళ్లిళ్ల చేసుకుని బెంగళూరులో స్థిరపడినట్లు పేర్కొన్నారు. ఆస్తి, అంతస్తులు, డబ్బులకు కొదవలేదని చెప్పారు.మంగళవారం రాత్రి 7నుంచి 8 గంటల మధ్య గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ఇంటి దగ్గర కు వచ్చి రాజశేఖరరెడ్డి గురించి భార్య ను ఆరా తీశారన్నారు. టమోటాలు కొనుక్కోవాడానికి వచ్చినట్లు ఆమెకు చెప్పగా డిపోలో పాలు వేయడానికి వెళ్లాడని చెప్పింది .అనంతరం దుండగలు దారిలో కాపు కాచి రాజశేఖరరెడ్డి రాగానే అడ్డగించి ఇంటి సమీపంలోని పొలంలోకి తీసొకెళ్లి నోట్లో బట్టలు కుక్కి, కళ్ళు చేతులు తాళ్లతో కట్టేసే అతి దారు ణంగా హత్యచేయడం జరిగింది. పాలు వేయడానికి వెళ్లిన భర్త ఇంటికి రాకపోవడంతో గ్రామస్తులకు ఫోన్ చేయడం వారు వచ్చి వెతకడం వల్ల అతను హత్యకు గురైనట్లు తెలిసింది. ఈ విషయం తమకు గ్రామస్థులు చెప్పినట్లు భార్య, కుటుంబ సభ్యులు తెలిపారు. మృతదేహాన్ని పోస్ట మార్టం నిమిత్తం మదనపల్లి జిల్లా ఆసుప త్రికి హత్యకు గురైన రాజశేఖర్ రెడ్డి మృతదేహానికి పంచనామా నిర్వహించి, పోస్టు మార్టం నిమిత్తం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీకి తరలించిన రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.







## రెండు ప్రాంతాల్లో 17 ఎర్రచందనం దుంగలు

- కారు స్వాధీనం, ముగ్గురు అరెస్టు




తిరుపతిక్రైమ్, జూలై 12, మనం న్యూస్ : రెండు వేర్వేరు ప్రాంతాల్లో 17ఎర్రచందనం దుంగలు, కారు స్వాధీనం చేసుకోవడంతో పాటు, ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. డీఎస్పీ మురళీధర్ అధ్వర్యంలో ఆర్ఐలు సురేష్ కుమార్ రెడ్డి, చిరంజీవులు టీమ్‌లు నెల్లూరు జిల్లా రాపూరు, రాజంపేట జిల్లా రోళ్ల మడుగు వద్ద మంగళవారం దాడులు చేశారు. సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ వినోద్ కుమార్ టీమ్ తిరుపతి నుంచి రాపూరు చేరుకుని, గోనుపల్లి సెక్షన్‌లో కూంబింగ్ చేపట్టగా, కోటూరుపల్లి చెరువు గట్టు వద్ద కారు కనిపించింది. అందులోకి 3ఎర్రచందనం దుంగలు లోడ్ చేస్తుండగా వారిని పట్టుకున్నారు. వారిని తమిళనాడులోని కల్లకురిచ్చి జిల్లా పల్లిమలైకు చెందిన కలియమూర్తి (35), అళగురాజా(35), పొన్నుస్వామి (36)లుగా గుర్తించి తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషనుకు తీసుకుని వచ్చారు. వారి నుంచి కారు, ఇతర వంట సామగ్రిలను స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా చిరంజీవులుకు చెందిన ఆర్ఎస్ఐ మురళి టీమ్ రాజంపేట జిల్లా సానిపాయ నుంచి కూంబింగ్ చేపట్టగా, రోళ్లమడుగు వద్ద ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారు. వీరిని చుట్టుముట్టే ప్రయత్నం చేయగా, దుంగలను పడేసి పారిపోయారు. ఆ ప్రాంతంలో 14ఎర్రచందనం దుంగలు లభించాయి. పారిపోయిన వారి కోసం గాలిస్తున్నారు. డీఎస్పీ మురళీధర మాట్లాడుతూ మొత్తం రూ.10లక్షల విలువ కలిగి ఉంటాయని తెలిపారు. ఈ కేసులను తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ సీఐ జీ. శ్రీనివాసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆపరేసన్లలో పాల్గొన్న సిబ్బందికి కర్నూలు రేంజి డీఐజీ సెంథిల్ కుమార్ రివార్డులు ప్రకటించారు.

## టీటీడీలో విపత్తుల నిర్వహణపై త్వరలో మాన్యువల్ ముద్రణ



తిరుపతి (టీటీడీ), జూలై 12, మనం న్యూస్: ప్రకృతి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అనుసరించాల్సిన విధి విధానాలతో త్వరలో మాన్యువల్ ముద్రిస్తామని టీటీడీ జేఈవో శ్రీమతి సదా భార్గవి తెలిపారు. తిరుపతిలోని శ్వేత భవనంలో టీటీడీ లోని వివిధ విభాగాధిపతులు బుధవారం డిజాస్టర్ మేనేజ్మెంట్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథి గా హాజరైన జేఈవో మాట్లాడుతూ, గతంలో భారీ వర్షాల కారణంగా తిరుమల ఘాట్ రోడ్లలో బండ రాళ్లు విరిగిపడి తీవ్రనష్టం వాటిల్లిందన్నారు .ఈ నేపథ్యంలో విపత్తుల నివారణకు చర్యలు చేపట్టాలని టీటీడీ నిర్ణయించిందని తెలిపారు రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ తరహాలో టీటీడీలోను ప్లాన్ రూపొందించేందుకు చర్యలు ప్రారంభించామన్నారు. ఇందుకోసం యూనిసెఫ్ సంస్థతో కలిసి మాన్యువల్ రూపకల్పన చేశామన్నారు. టీటీడీలోని అన్ని విభాగాలు ఇందులో భాగస్వాములయ్యాయని చెప్పారు.మాన్యువల్ తుది దశకు చేరుకుందని, త్వరలో విడుదల చేస్తామని వెల్లడించారు. ఈ సమీక్షలో స్టేట్ లెవెల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్రతినిధి నాగరాజు, యూనిసెఫ్ సంస్థ ప్రతినిధి అమల్ కృష్ణ, టీటీడీలోని వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.అర్చక శిక్షణను పరిశీలించిన జేఈవో అంతకుముందు జేఈవో శ్రీమతి సదా భార్గవి శ్వేత భవనంలో ఎస్సీ, ఎస్టీ, మత్స్యకార వర్గాల వారికి జరుగుతున్న అర్చక శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన అర్చకులతో ముచ్చటించారు.

## శివయ్య సేవలో గీతా గోవిందం సినిమా డైరెక్టర్



శ్రీకాళహస్తి. జూలై 12, మనం న్యూస్ : శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లను గీతాగోవిందం సినిమా డైరెక్టర్ పరశురాం బుధవారం దర్శించుకున్నారు వీరికి వైసీపీ నాయకులు న్యాయ వాది సున్నపు లక్ష్మీపతి రెడ్డి దగ్గరుండి స్వామి అమ్మవారి దర్శనం ఏర్పాటు చేయించారు మృత్యుంజయ స్వామి ఆలయ ప్రాంగణాలలో వేదపండిలతో ఆశీర్వచనం పలికి తీర్థప్రసాదాలను స్వా మి అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేశారు ఈ సందర్భంగా డైరెక్టర్ పరుశురాం మాట్లాడుతూ తను గతంలో నిర్మించిన గీతాగో విందం సినిమా ప్రేక్షకులను ఆకట్టుకున్నదని సినీ ప్రేమికు ల ఆదరాభిమానాలను పొందిందని అలాగే త్వరలో విజయ దేవరకొండతో మరో సినిమా తీయనున్నానే దానికి సంబంధించిన షిప్పు స్వామి అమ్మవార్ల పాదాల చెంత పెట్టి ఆశీస్సులు తీసుకున్నామన్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త పాండురంగ ఎంటర్ప్రైజెస్ అధినేత శశి కుమార్ సురవారి సురేష్ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు

## ఇంటింటికి బీజేపీ సుపరిపాలన



శ్రీకాళహస్తి, జూలై 12, మనం న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొమ్మిదేళ్ల పాలన పై శ్రీకాళహస్తి భారతీయ జనతా రాష్ట్ర పార్టీనేతలు బుధవారం ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. రాష్ట్ర బీజేపీ ఆదేశాలు రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి కోలా ఆనంద్ కుమార్ సూచనలతో పేదల సంక్షేమం ధ్యేయముగా సాగుతున్న పరిపాలనను ప్రతి ఇంటికి తెలియచేయు కార్యక్రమములో భాగంగా శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు గరికపాటి. రమేష్ బాబు, రాష్ట్ర కార్యదర్శి కండ్రిగ ఉమ ఆధ్వర్యంలో పర్యటన చేశారు.పట్టణంలోని బీపీ అగ్రహారం లోని పలువురు మేధావులను, సంఘసంస్కర్తలను కలసి సుపరిపాలన ను వివరించా రు,కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చంద్రప్ప, ఉమా సింగ్, కొండేటి గోపాల్, వాసు యాదవ్, పుణ్యం ఢిల్లీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు తీర్చడానికే జగనన్న సురక్ష



తొట్టంబేడు, జూలై 12, మనం న్యూస్. ప్రజల సమస్యలను పరిష్కరించడానికే జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని మండల వైసిపి ఇంచార్జ్ పవిత్రరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పొయ్య సచివాలయ పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.పవిత్ర రెడ్డి ని ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ సాల్వతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లు ఉచితంగా అందచేయడం అన్నారు. ఒకప్పుడు సమస్య చెప్పుకునే దానికి అధికారులు అందుబాటులో ఉండే టోళ్లు కాదని ఆ నాయకుడు అందుబాటులో ఉండేవారు కాదని ఇప్పుడు అదేం సమస్య లేకుండా అధికారులే నేరుగా ఇంటి గుమ్మం వద్దకు వచ్చి సమస్య అడిగి తెలుసుకుని మరీ వాటిని పరిష్కరిస్తున్నారన్నారు.. మన పొయ్య గ్రామస్తులు మన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి దగ్గరకు వచ్చి 30 సంవత్సరాలుగా తమ గ్రామంలో మిల్క్ సొసైటీ లేదని విన్నవించుకోగా, తక్షణమే ఎమ్మెల్యే స్పందించి గ్రామంలో పాల కేంద్రం ఏర్పాటు చేశారన్నారు. అంతేకాకుండా దాదాపు ఆరు కోట్ల వ్యయం తోసింగమల,పొయ,కొమ్మనగుంట గ్రామాలను కలుపుతూ లింక్ రోడ్డును వేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఎంపిపి ఉన్నం నిర్మలమ్మ, కన్వీనర్ ఉన్నం వాసుదేవ్ నాయుడు, వైస్ ఎంపిపి కన్నలి మాలికమ్మ, గెరట రెడ్డి, సర్పంచ్ సకుబాయమ్మ, మాధవి, వీరభద్ర, మోహన్, సునీత, ప్రకాష్, నాగేంద్ర, భతయ్, శంకరయ్య, కొన్నలి రమేష్, రాఘవులు, సుబ్రమణ్యం నాయుడు,సుబ్రమణ్యం యాదవ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం జరిగే వరకు పోరాటం ఆపను

- మీడియా ఎదుట బాధితురాలి వేడుకోలు

శ్రీకాళహస్తి రూరల్, జూలై 12, మనం న్యూస్: సమీప బంధువుల దాడిలో గాయపడి మతిస్థిమితం కోల్పోయిన తన భర్తకు పోలీసులు చట్టపరంగా న్యాయం చేయాలంటూ శ్రీకాళహస్తి మండలం అరవకొత్తూరు గ్రామానికి చెందిన సుభాషిణి మీడియా ఎదుట వేడుకొంది. తన భర్తపై దాడి చేసిన వారిని శిక్షించే వరకు న్యాయ పోరాటం ఆపనని స్పష్టం చేసింది. బాధితురాలు సుభాషిణి బుధవారం స్థానిక శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో మీడియా ఎదుట మాట్లాడింది.అరవకొత్తూరు గ్రామంలో ఉంటున్న తన భర్త మోహన్ రెడ్డికీ, సమీప బంధువులు హేమసుందర్ రెడ్డి కుటుంబానికి గత 16 ఏళ్లుగా ఆస్తి తాగాదాలున్నాయని చెప్పారు. ఈ క్రమంలో మే 11 వ తేదీన వీధిలో నడుస్తున్న తన భర్తపై హేమ సుందర్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు మారణాయుధాలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని వాపోయారు. ఈ దాడిలో తన భర్త తలకు తీవ్ర గాయమై మతిస్థిమితం లేని వ్యక్తి గా మారాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విష యంపై రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఇరువ ర్గాలపై చిన్న తాగాదా కేసు లు పెట్టి చేతులు దులుపుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.




ఆ రోజు నుంచి ఈ రోజు వరకు దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసు నమో దు చేసి చర్యలు తీసుకో వాలని వేడుకుంటున్నా ప ట్టించుకోవడం లేదని వాపో యారు. పైగా రాజీ పోవాలంటూ ఉచిత సలహాలు కూడా ఇస్తున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి సమగ్రంగా విచారించి న్యాయం చేయాలంటూ సుభాషిణి మీడియా ఎదుట ప్రాధేయపడ్డారు.

## వైభవంగా పోలేరమ్మ జాతర

శ్రీకాళహస్తిరూరల్, జూలై 12, మనం న్యూస్ : మండలంలోని జగరాజు పల్లి గ్రామంలో గ్రామ దేవత పోలేరమ్మ జాతరను బుధవారం సాంప్రదాయ పద్ధతిలో వైభవంగానిర్వహించారు. పోలేరమ్మకు విశేష పుష్పాలంకరణతో సుందర శోభితంగా అలంకారం చేశారు. అమ్మవారి ఎదుట పోలేరమ్మ నిజరూప ముగ్గు వేసి మైలు పూజలు, బలి పూజలను సంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. పోలేరమ్మ జాతరను పురస్కరించుకుని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవ స్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్య అతిథిగా విచ్చేసి సారెను సమర్పించారు. ముందుగా అయనకు స్థానిక నాయకులు ముని ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.



## తెలుగుదేశం పార్టీ ప్రతి ఇంటింటి వెళ్లి ప్రచారం

- పులివర్తి సుధా రెడ్డి



చంద్రగిరి, జూలై 12, మనం న్యూస్ : చంద్రగిరిలో ప్రతి ఇంటిం టికి వెళ్లి ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆయన సతీమణి పులివర్తి సుధా రెడ్డి బుధవారం చంద్రగిరిలో ప్రతి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. పూతలపట్టు నాయుడుపేట జాతీయ హైవే పక్కన నాగాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అదేవి .దంగా స్థానిక పాతపేట షిరిడి సాయిబాబాను దర్శించి, ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ముందుగా చంద్రగిరి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రమణ్య నా యుడు, జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ బాషా,హేమంబరంధరరావు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి సింగ్ సుధా, లంకెల్ల లలిత, నాయకులు, కార్యకర్తలు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. నాగాలమ్మ కూడలి నుంచి ప్రచారంలో ఆమె ప్రతి ఇంటింటికి వెళ్లి, వైకాపా వైఫల్యాలు, వారి అరాచకాలు, భూకబ్జాలు, ఇసుక గ్రావెల్ మాఫియా, వైకాపా నా యకుల లాభాపేక్ష కోసం ఇటువంటి అరాచకాలు చేస్తున్నారని, ప్రజ లకు వివరిస్తున్నారు. ఇందులో భాగంగా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పథకాల కరపత్రాలు పంచుతూ, ప్రజలకు అర్థ మయ్యే విధంగా తెలియజేస్తూ, ఈసారి ఒక అవకాశం పులివర్తి నానిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకు లు రమేష్ రెడ్డి, దుబాసి! రామ్మూర్తి, ప్రవీణ్ రాయల్, సక్కూరు ధనంజయ రెడ్డి, తులసి రెడ్డి, రాకేష్ చౌదరి, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం

• మండల జనసేన నాయకులు



గోరంట్ల, జూలై 12, మనం న్యూస్ : మంగళవారం అధికార పార్టీ వైఎస్ఆర్సిపి నాయకులు, మండల వాలంటీర్లతో కలిసి పట్టణంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దహనాన్ని నిరసిస్తూ బుధవారం వారు దిష్టిబొమ్మను దహనం చేసిన చోటే అనగా పట్టణంలోని బస్టాండ్ సర్కిల్లో పవన్ కళ్యాణ్ చిత్రపటానికి జనసేన పార్టీ మండల అధ్యక్షులు సంతోష్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ మాట్లాడిన మాటలను అధికార పార్టీ వైఎస్ఆర్సిపి నాయకులు వక్రీకరించి వాలింటర్లని కావాలనే రెచ్చగొడుతున్నారని, వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ లో 30 వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని మా అధినేత పవన్ కళ్యాణ్ చెబితే దానికి సమాధానం చెప్పలేక, వైసిపి నాయకులు వాలింటర్ లను రెచ్చగొడుతూ పవన్ కళ్యాణ్ వ్యక్తి జీవితం గురించి మాట్లడుతున్నారని, ఇప్ప టికైనా వైసీపీ ప్రభుత్వం, మేల్కొని రాష్ట్రంలోని మహిళలకు రక్షణ కల్పించాలని, అలాగే అదృశ్యమైన మహిళలు ని వెతకాలని,అధికాపార్టీ వైసిపి నాయకులు ఎన్నిసార్లు పవన్ కళ్యాణ్, దిష్టిబొమ్మను దగ్ధం చేసినా? జనసేన పార్టీ కి ఏమి నష్టం జరగదని జనసేన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సురేష్.మండల అధ్యక్షు డు సంతోష్ జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్ కార్యక్రమాల జిల్లా కమిటీ సభ్యుడు పోగతోట వెంకటేష్. ఐటీ కో ఆర్డినేటర్ యోగనం దరెడ్డి, మండల నాయకులు నాగేంద్ర. రాఘవ. తిరుపల్. నరేష్. శ్రీని వాసులు. నాగేష్. రాజేంద్ర.బాలు. వెంకటరమణ.శ్రీరాములు తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

## పంటను రోగాల బారిన పడకుండా కాపాడుకోవాలి

• పంట పొలాలను పరిశీలించిన ఎఓ తిమ్మప్ప



మడకశిర, జులై 12, మనం న్యూస్ : మండలంలోని రైతులు ప్రస్తుతం సాగు చేసిన మొక్కజొన్న పంటలకు రోగాలు శోకకుండా కాపాడుకోవాలని మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప రైతులను కోరాడు.మండలంలోని బుళ్ళసముద్రం గ్రామ రైతులు సాగుచేసిన మొక్క జొన్న పంట పొలాలను బుధవారం అయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఓ మాట్లాడుతూ మొక్కొమొక్కజొన్న పంటకు కత్తెర పురుగు ఆశించిందని దానికి నివారణ చర్యలు చేపట్టాలని రైతులకు అయన పలు సూచనలు సలహాలు నిచ్చారు. మొక్కజొన్న నాటిన 15 రోజులు నుండి కత్తెర పురుగు ఆశిస్తుందన్నారు.కత్తెర పురుగు మొదటి దశలో గొంగళి పురుగులు ఆకులపై పత్ర హరితాన్ని గోకి తింటూ ఆకులపై రంధ్రాలను చేస్తుంద న్నారు.ఆకులపై తెల్లటి మచ్చలు లాగా కత్తిరించినట్లు కనిపిస్తాయన్నారు. లార్వా పెరిగి ఆకు సుడులను మరియు కాండాన్ని కూడా తొలిచి రంధ్రాలను చేసి పంటను నష్టపరుస్తుందన్నారు.అలాగే మొక్కజొన్న కంకి మరియు లేత కండే భాగాన్ని కూడా తిని నష్టపరుస్తుందన్నారు.తొలి దశలో లార్వాలను నివారించుటకు ఎకరానికి 400 మిల్లీలీటర్ల క్వినాలపాస్ మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు.లార్వాల ఉదతి ఎక్కువగా ఉంటే ఏమామెక్టిన్ బెంజోయేట్ - 80 గ్రాములు మందును 200 లీటర్ల నీటిలో కలిపి సుడులు మరియు మొవ్వు లోపలి ఆకులు పూర్తిగా తడిచేటట్లు పిచికారీ చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం ఇంచార్జి దివాకర్,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మౌన సత్యాగ్రహ దీక్షలో పురం నాయకులు



హిందూపురం రూరల్, జులై 12, మనం న్యూస్ : హిందూపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం విజయ వాడ ధర్నా చౌక్ లో కాంగ్రెస్ పార్టీ పిసిసి పిలుపు మేరకు మౌన దీక్షలో సత్యాగ్రహ మౌన దీక్షలో హిందూపురంకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలొన్నారు. డీసీసీ అధ్యక్షులు సుధాకర్ ,బాలాజీ మనోహర్ ,అమానుల్ల, జమీల్ ,య్యద్ అక్రమ్,దీక్షలో తది తరులు హాజరయ్యారు.

## శ్రీ అంకాలమ్మ దేవతకు బంగారు మాంగళ్యం బహుకరణ



శ్రీకాళహస్తి, జూలై 12, మనం న్యూస్: పట్టణం లోని పాత వరదయపాలెం రహదారి సమీపంలో వెలసిన శ్రీ అంకాలమ్మ అమ్మవారికి బంగారు మాంగళ్యం ను బుధవారం బహుకరించారు. శ్రీ కాళహస్తి వాస్తవ్యులు సింధే శ్యామల బాయి, సింధే లక్ష్మీనరసింహ రావు దంపతులు వారి కుమార్తే గుమ్మలపు వినీత శ్రీ గుమ్మలపు యస్వంత్ దంపతులు అమ్మవారికి బంగారు మాంగ్యలమును ఆలయ కమిటీకి అందజేశారు. కమిటీ సభ్యులు దాతలకు తీర్ద ప్రసాదాలను అందజేశారు.

# నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించడమే నా లక్ష్యం

• ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి



ధర్మవరం, జులై 12 మనం న్యూస్ : నియోజకవర్గాన్ని అభివద్ధి బాటలో నడిపించడమే నా లక్ష్యము అని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని 52 పనులను వారు ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యే స్వగహం నుండి బైక్ ర్యాలీతో నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, భారీ ఎత్తున బయలుదేరి వెళ్లారు. అనంతరం తొలుత గుడ్మెట్టి కొట్టాలలో భూమి పూజ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అంతకుమునకు మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి బొకే ఇచ్చి స్వాగతం పలికారు. మొత్తం 30చోట్ల 53 పనులను అనగా గూడ్స్ కొట్టాలా, శాంతినగర్, మున్సిపల్ ఆఫీస్ పక్కన, శారద నగర్, శివానగర్, తిక్క స్వామి నగర్, కేశవనగర్, గీతా నగర్, లింగిశెట్టి పాలెం, బడేసాబ్ వీధి, లోని కోట, నేసేపేట బ్రాహ్మణ వీధి, బోయ వీధి, మార్కెట్ వీధి, యాదవ వీధి, సిద్ధయ్య గుట్ట, పార్థసారథి నగర్, ప్రియాంక నగర్, సుందరయ్య నగర్, దుర్గా నగర్, సత్యసాయి నగర్, రాజేంద్రనగర్ ,మారుతి నగర్, బాలాజీ నగర్, కొత్తపేట ఉషోదయ స్కూల్, తారకరామాపురం, రాంనగర్, తదితరచోట్ల సిమెంట్ రోడ్లు డ్రైనేజీ కొరకు భూమి పూజ తో పాటు శిలాఫలకాన్ని ఎమ్మెల్యేతో పాటు కౌన్సిలర్ల చేత కూడా ప్రారంభింపజేశారు. అన్నిచోట్ల కౌన్సిలర్లు గజమాలతో ఘనంగా ఆహ్వానించి సత్కరించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ నేడు వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అభివద్ధి బాటలో నడుపుతున్నారని, ఇందులో భాగంగా ధర్మవరం నియోజకవర్గానికి కూడా అనేక రకాలుగా నిధులు ఇచ్చి, అభివద్ధికి పాటుపడడం నిజంగా సంతోషదాయకమని, ఇందుకు తాను సీఎంకు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నారు. ప్రజలు కూడా ఆనాటి అభివద్ధి పనులు నేడు జరుగుతున్న అభివద్ధి పనులను గమనిస్తున్నారని, దశలవారీగా అభివద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. మొత్తం 53 పనులకు 10 కోట్ల 42 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు డ్రైనేజీ ఇతర పనులను చేపట్టడం జరుగుతుందని, ఈ పనులన్నీ కూడా రెండు నెలల లోపు పూర్తి చేయాలని కాంట్రాక్టులకు వారు తెలియజేశారు. ఈ పనులను ఆయా వార్డు కౌన్సిలర్లు అప్పుడప్పుడు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ధర్మవరంలో 26 వేల ఇళ్లకు తాను పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా ధర్మవరాన్ని మరింత అభివద్ధి బాటలో నడిపిస్తానని వారు హామీ ఇచ్చారు. సచివాలయ వ్యవస్థలో ప్రజలందరికీ న్యాయం జరుగుతోందని, ఆయా వార్డు ప్రజలు ఆయా కౌన్సిలర్లకు సమస్యలు తెలిపితే పరిష్కరించే దిశలో తాను పాటుపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, కాబోయే వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్లు చంద్రమోరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, పేనుజురి నాగరాజు, గోరకాటి పురుషోత్తం రెడ్డి, కుండా చౌడయ్య, కేతా లోకేష్, నీలూరి వెంకటరాముడు, తీర్థాల స్వర్ణలత, తదితరులతోపాటు కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సత్యనారాయణ, డిఈలు. వన్నూరప్ప, కష్ణారావు, సుధారాణి, ఏఈలు ప్రతాప్, హరీష్, కళావతి, శిరీష, నాయకులు కేశవరెడ్డి, ఉడుముల రామచంద్ర, బాల్రెడ్డి, తీర్థాల రమణ, సుభాన్ భాష, కాంట్రాక్టర్లు కేశవరెడ్డి, రమేష్ బాబు, రామయ్య ,వలి, ఇనా యతు ల్ల, తదితరులు పాల్గొన్నారు.

# రియానా గ్రీన్స్ జీరో వేస్టేజ్ స్టోర్ ప్రారంభం



హిందూపురం రూరల్, జులై 12, మనం న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలోని బాలాజీ నర్సింగ్ మే పక్కన సరస్వతి విద్యా మందిరం వీధి ఎంఎఫ్ రోడ్డు నందు నూతనంగా నిర్మించిన రియానా గ్రీస్ జీరో వేస్టేజ్ స్టోర్ ను ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్,పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్ దంపతుల చేతుల మీదుగా గొప్ప ప్రారంభోత్సవం జరిగింది. ఈ సంధర్భంగా డా శ్రీవాణి ప్రసాద్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు నాణ్యమైన కల్తీ లేని ప్లాస్టిక్ రహిత ఆహార దినుసులు అందించడమే లక్ష్యంగా స్టోర్ ను ప్రారంభించామన్నారు. పురాతన పద్ధతుల ననుసరించి రుబ్బు రోలు, రోకలి సహాయంతో ఆహార పుడులు తయారు చేయు విధానాలు పాటించి విటమిన్లతో కూడిన వస్తువులు ప్రజలకు అందించడమే మా ప్రత్యేకత అన్నారు. అనుభవాల ఆధారంగా చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు, వద్దులకు ప్రొటీన్లతో వున్న ఆహారం తయారుకు కావలసిన అన్ని రకాల దినుసులు, పప్పు పదార్థాలు, పుడులు, తేనె, నెయ్యి సహజంగా పండించిన కూరగాయలు నరసమైన ధరలకు లభిస్తున్నాయన్నారు. వినియోగదారులకు లాభార్జన కాకుండా అన్ని వయసుల వారికి శుభ్రమైన, సుచికరమైన, నాణ్యమైన వస్తువులు పట్టణ ప్రజలకు అందించాలన్నదే ధ్యేయం అన్నారు. ఫోన్ ఆర్డర్లపై ఇంటికే డెలివరీ అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసాద్,మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్, ఇంద్రజ, వైస్ చైర్మన్,జాబివుల్ల,జడ్పీటీసి బేవిన హళ్ళి నాగభూషణం, కౌన్సిలర్లు అయూబ్, ముస్తాక్ పటేల్, రహమత్ బి, కిరోసిన్ బాబు, షఫీ, రోషన్ అలీ, గిరీష్, వైస్ ఎంపీపీ రాచపల్లి రఘునాథ్ రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు లోకేష్ వాల్మీకి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పురుషోత్తం రెడ్డి,నాయకులు నాగరాజు, చంద్రమౌళి, నాగేంద్ర, గోపి, వెంకటేష్, సునీల్ ,యేశ్వాంత్, రమేష్, మోహన్, గీతా వార్డ్ , శ్రీదేవి ,రామాంజి , సలుద్దిన్ , సోముశేఖర్ రెడ్డి, ఇలియాజ్, జేసియస్ కన్వీనర్లు నౌషాద్ ఖాన్, మనే సముద్రం గిరీష్, మలుగురు భాస్కర్, మల్లేష్, దాదు, హ్యామన్ భాష,మనోజ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి, బోయ సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా పొగాకు



అనంతపురం, జూలై 12, మనం న్యూస్ : రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తున్నట్లు మరోసారి రుజువైంది. పార్టీ ఆవిర్భావం నుంచి పెనుకొండ నియోజకవర్గంలో పార్టీ అభివద్ధికి విశేషంగా కషి చేస్తున్న పొగాకు రామచంద్ర కు బోయ/ వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్‌గా నియమించింది. పొగాకు రామచంద్ర స్వస్థలం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ మండలం అమ్మవారి పల్లి గ్రామం. వాల్మీకి/ బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ పొగాకు రామచంద్ర రాష్ట్ర వ్యాప్తంగా 2014 సంవత్సరంలో రథయాత్ర చేపట్టారు. దీంతో పొగాకు రామచంద్ర వాల్మీ కి, బోయలలో రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపబడ్డాడు. వాల్మీకి/ బోయ కులస్తులను రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ జాబితాలో చేర్చడానికి ఏకసభ్య కమిషన్‌ను నియమించింది ఆ కమిషన్ నియామకంలో కూడా పొగాకు రామ చంద్ర కషి ఎంతో ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి దగ్గర ఉన్న సాన్నిహిత్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాల్మీకి/బోయ నేతల ను కలుపుకొని ముఖ్యమంత్రిని కలిసి వాల్మీకి/ బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని విన్నవించుకున్నారు. వాల్మీకి/ బోయ కార్పొరేషన్ చైర్మ న్‌గా పొగాకు రామ చంద్ర ను నియమించడంతో రాష్ట్ర వ్యాప్తంగా వాల్మీకి/ బోయ కులస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పెనుకొండ నియోజకవర్గం లోని వైకాపా నాయకులు, కార్యకర్తలు, వాల్మీకి నేతలు పొగాకు రామచంద్రకు శుభాకాంక్షలు తెలియజేశారు. తనకు వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ పదవి రావడా నికి సహకరించిన రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి గుమ్మనూరు జయరాంకి, ఉష శ్రీ చరణ్‌కి, వైకాపా ముఖ్య నాయకులు చల్లపల్లి బాబు రెడ్డికి ఎమ్మెల్సీ మంగమ్మకి శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, మాల గుండ్ల శంకర్ నారాయణలకు పొగాకు రామచంద్ర ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో వాల్మీకి/ బోయల సంక్షేమం, అభివద్ధి కోసం కషి చేస్తానని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని, వాల్మీకి/ బోయలను ఎస్టీ జాబితాలో చేర్చడమే తమ ఆకాంక్ష అని పొగాకు రామచంద్ర తెలిపారు.



## వేరుశనగ పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



నల్లమాడ జులై 12 మనం న్యూస్ : నల్లమాడ మండలం లోని ఎద్దులవారిపల్లి తండాలోని వేరుశెగ పంటను కదిరి సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ సత్యనారాయణ పరిశీలించారు. వీరు రైతులతో మాట్లాడుతూ వేరుశనగ లో ఎండు తెగులు వలన మొక్క వేరు నుండి కుళ్ళిపోయి పైన మొక్క అంత చనిపోతుంది నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రా / లీటర్ నీటికి కలిపి చెట్టు తడిచిటట్టు కొట్టు కోవలెనని తెలిపారు. అలాగే పొలంలో పొగాకు లద్దె పురుగు గమ నించడం జరిగినది నివారణకు ఇమామేక్టిన్ బెంజోయేట్ 0.5 గ్రా / లీటర్ నీటికి కలిపి సాయంత్రం పూట పిచికారి చేసినచో పురుగును నియంత్రిం చవచ్చునని తెలిపారు. మండల వ్యవసాయధికారి సుమతి మాట్లాడుతూ లద్దె పురుగు ఉధతి ఎక్కువగా వున్నప్పుడు 10 కేజీ ల తవుడు, 1 కేజీ బెల్లం మరియు 500 మి. లీ., క్వినాలిఫోస్ తో కలిపి తయారీ చేసిన విషపు ఎరను రెండు రోజులు మాగబెట్టి చేనులో చల్లినట్లయితే పెద్ద లద్దెపురుగులు చనిపోతాయని తెలిపారు. ఈ కార్య క్రమంలో నల్లమాడ మండల ఏవో సుమతి, రైతు భరోసా సహాయ కులు మహేష్, వినోద్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తొండవాడ గ్రామంలో నడివీధి గంగమ్మకు సారె సమర్పణ

• పులివర్తి సుధా రెడ్డి



చంద్రగిరి, జూలై 12, మనం న్యూస్ : చంద్రగిరి మండల పరిధిలోని తొండవాడ గ్రామంలో నడివీధి గంగమ్మ జాతర ఘనంగా గ్రామ పెద్దలు నిర్వహించారు. బుధవారం చిత్తూరు జిల్లా పార్లమెంటు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆయన సతీమణి పులివర్తి సుధా రెడ్డి నడి వీధి గంగమ్మ అమ్మవారికి సారె సమర్పించారు. ముందుగా మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, గౌస్ బాష, ముక్కల కుమార్ రాజా రెడ్డి, గిరిధర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, బుజ్జి, కె శంకర్ యాదవ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పులివర్తి సుధా రెడ్డిని ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో ప్రతి ఒక్కరినీ పలకరించారు. అనంతరం అమ్మవారికి సారె సమర్పించి, పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆమె మొక్కులు తీర్చుకున్నారు. ఆమెకు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్తు లు సంతోషంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో రైతులు



సుఖ సంతోషాలుతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామాన్ని దుష్ట శక్తుల నుంచి రక్షించాలని, తెలుగుదేశం పార్టీ మండల టిడిపి నాయకు లు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి పులివర్తి నాని అత్యధిక మెజార్టీతో గెలవాలని నడి వీధి గంగమ్మ అమ్మవారిని వేడుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, ఉమాపతి రెడ్డి, మధు రెడ్డి, మనోజ్ కుమార్ రెడ్డి, మణికంత యాదవ్, బాలకిషోర్, చేకూరి శేఖర్, కిరణ్ బాబు, ప్రకాష్ బాబు, శ్రీధర్ రెడ్డి, జగన్నాథం ఆచ్చారి, పి తులసీరామ్, తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



గార్లదిన్నె, జులై 12, మనం న్యూస్ : మండలం పరిధిలోని శిరివరం గ్రామంలో బుధవారం వ్యవసాయ సహాయ సంచాలకులు రవి పంట పొలాలను పరిశీలన చేశారు. రైతు మల్లిరెడ్డి పొలంలో వేరుశనగ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ మాట్లాడుతూ, జూన్ మాసంలో విత్తిన వేరుశనగ పంట ఇప్పుడు 30 రోజులు పంట అయినది కనుక జిప్సం ఎకరాకు 200 కేజిలు అంటే 4 బ్యాగులు వేసుకోవాలని సూచించారు. గార్లదిన్నె మండలం ఏరియాస్ సౌన్ డీటెయిల్స్ ఇన్ ఎకరాస్, వేరుశనగ - 266, కంది - 145, మొక్కొన్న - 51, ఆముదం - 501, పత్తి - 85, వరి - 13 ఎకరాలు ఇప్పటి వరకు ఖరీఫ్ కింద సాగు చేయడం జరిగిందని తెలియజేశారు. రానున్న రోజుల్లో వర్ష సూచన వున్నది కనుక రైతులందరూ వేరుశనగ, కంది మరియు ఇతర పంటల సాగుకి సిద్ధంగా, ఉండాలని కోరారు. వీటితోపాటు చిరుధాన్యాలు ఐన జొన్న, రాగి, కొర్ర పంటలు సాగు చేసిన రైతులకు వ్యవసాయ శాఖ నుండి ప్రోత్సాహకం అందిస్తామని మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ఏ గంప రాజు మరియు రైతులు పాల్గొన్నారు.

## పరిసరాల సంరక్షణ సామాజిక బాధ్యత కావాలి

• డిఎఫ్ ఓ సందీప్ కుమార్



బళ్ళారి, జూలై 12, మనం ప్రతినిధి : పరిసరాల సంరక్షణ ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తించాలని బళ్లారి అటవీశాఖ డీఎఫ్ఓ సందీప్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా గహ రక్షక దళం, అటవీ శాఖ పోలీస్ శాఖ, జానకి స్టీల్స్ మీ నాడీ గ్రామ పరిధిలోని ట్రైనింగ్ సెంటర్లో మొక్కలు నాటే కార్య క్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అడవులు భగవంతుని ప్రసాదాలని అవి నాశనం కాకుండా కాపాడేందుకు ప్రతి ఒక్కరు శ్రమించాలన్నారు. మన చుట్టూ ఉత్తమ పరిసరాలు ఏర్పరించుకునే అందుకోసం మొక్కలను నాటాలని పేర్కొన్నారు. మొక్కలు నాటడం వల్ల పక్షులకు ఆశ్రయం నెలకొల్పిన వారం అవుతామన్నారు. అనంతరం జిల్లా అడిషనల్ ఎస్పీ నటరాజ్ మాట్లాడుతూ, చెడు కాలుష్య నివారణకు చెట్లు మనకు సహకరిస్తా మయన్నారు. ప్రతిరోజు విలువైన ఆక్సిన్ ను అందించే శక్తి చెట్లకు మాత్రమే ఉందన్నారు. కార్యక్రమంలో అనంతరం దాదాపు 200కు పైగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ఆర్ ఎఫ్ ఓ, రాఘవేంద్ర, గహ రక్షక దళం కమాండెడ్ విక్రమ్ పోలా, అసిస్టెంట్ కమాండెంట్, బి ఎస్ కాంబ్లే, పిడిహళ్లి పోలీస్ ఇన్స్పెక్టర్ ఉమేష్, జానకి స్టీల్స్ సీనియర్ మేనేజర్ అన్వర్ భాష, బిఎస్ గోపీనాథ్, బి కే శివలింగ లతోపాటు హోంగార్డులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ పి.భుజంగరావుకు పితృ వియోగం



ధర్మవరం, జులై 12, మనం న్యూస్ : ధర్మవరం పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు భుజంగరావు తండ్రి నంజుండ నారాయణరావు( 94) బుధవారం ఉదయం మతి చెందారు. ఈయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నంజుండ నారాయణరావు 1953 లో పోస్ట్ మెన్ గా ధర్మవరంలో విధులు ప్రారంభించి సబ్ పోస్ట్ మాస్టర్ గా 1983లో రిటైర్మెంట్ అయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## పెండింగ్‌లో ఉన్న 9171మందికి

# కంటి అద్దాల పంపిణీ చేసేలా చర్యలు చేపట్టండి

• జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు సిటీ, జూలై 12, (మనం న్యూస్) : జగనన్న కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 15వ తేదీ నాటికి పెండింగులో ఉన్న 9171మందికి కంటి అద్దాలు పంపిణీ గావించలని జిల్లా కలెక్టర్ డా.జి. సృజన వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో వైద్య, ఆరోగ్య శాఖ కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రతినిధులతో, స్వచ్ఛంద సంస్థలతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కంటి శస్త్ర చికిత్స కొరకు జిల్లాలో 8512 మందిని గుర్తించారని అందులో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల నందు 7623 మందికి శస్త్ర చికిత్స చేయ డం జరిగిందని మిగిలిన 889 మందికి త్వరలో నాణ్యతతో కూడిన శస్త్ర చికిత్స చేయాలని జగనన్న కంటి వెలుగు జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్. భరత్‌ను ఆదేశించారు. ఏరియా ఆసుపత్రిపై ఫిర్యాదులు వస్తున్నాయని, ఫిర్యాదులు రాకుండా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, తనిఖీలు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు నిర్దేశించిన సమయంలో తప్పనిసరిగా ఆసుపత్రిలో ఉండి వచ్చిన వారికి సేవలు అందజేయాలని, అలా కాకుండా గైహాజరు అయితే చర్యలు తప్పవన్నారు. ముఖ హాజరు శాతాన్ని కూడా పర్యవేక్షిస్తూ ఉండాలని డిసిహెచ్ఎస్‌ను కలెక్టర్ ఆదేశించారు. సిహెచ్సిలకు వచ్చే ఇన్ పేషంట్, ఔట్ పేషెంట్ శాతాన్ని పెంచే దిశగా కషి చేయాలని డిసిహెచ్ఎస్ కు కలెక్టర్ సూచించారు. ఆలూరు ఎంసిహెచ్‌కి గర్భవతులకు స్కానింగ్ కోసం ఎక్కువ సమయం ఎందుకు పడుతోందని, ఎంత మంది స్కానింగ్‌కు



వస్తున్నారని కలెక్టర్ సంబంధిత అధికారులను ప్రశ్నించారు. సంబంధిత మండలంలో డాక్టర్ లేనందున ఆదోని నుండి ఇన్చార్జి డాక్టర్ వస్తుంటారని వీరు ఆదోని, ఆలూరు మండలాల్లో వైద్య సేవలు అందించడం చేత ఆలస్యం అవుతుందని కలెక్టర్‌కి వైద్యాధి కారులు తెలియజేశారు. ఇప్పటి నుండి అలా కాకుండా ఒకరోజు ఆదోని, ఒక రోజు ఆలూరు నందు డాక్టర్ విధులు నిర్వహించేలా చర్యలు తీసుకో వాలని వైద్యాధికారిని కలెక్టర్ ఆదేశించారు. గర్భవతులు అందరూ ఒకే రోజు రాకుండా వారికి నిర్దేశించిన తేదీల్లో వచ్చేలా ఆశా, ఏఎన్ఎంల ద్వారా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఏఎన్ఎం ఫీడ్ బ్యాక్ శాతాన్ని మెరుగు పరచాలన్నారు. ఫ్యామిలీ డాక్టరు విధానంలో భాగంగా రక్త పోటు, డయాబెటిస్ సంబంధించి తక్కువ శాతం వైద్యం అందించిన సి.బెళగల్, కమరచేడు మండల స్థాయి వైద్య సిబ్బంది పురోగతి సాధించాలన్నారు. ఎన్సిడి సర్వేను త్వరితగతిన పూర్తి చేయాల న్నారు.



గత వారంలో పెద్ద తుంబలం, మరియు కర్నూలు మార్కెట్ యార్డ్ ప్రాంతంలోని ఏఎన్ఎం జీరో పురోగతి చూపించారని వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఎం హెచ్ఓ ను ఆదేశించారు. ప్రతి ఏఎన్ఎం రోజుకు ఒక్క స్క్రీనింగ్ ప్రకారం వార ములో ఐదు స్క్రీనింగ్లు తప్పకుండా చేయాలని అలా చేయని వారిపై చర్యలు తప్పవన్నారు. జిల్లాలో మలేరియా, డెంగ్యూ వ్యాధులు ఏమ న్నా ప్రబలుతున్నాయా? సీజనల్ వ్యాధులకు సంబంధించిన చర్యలు తీసుకుంటున్నారా అని వైద్యాధికారులను కలెక్టర్ ఆరతీశారు. జిల్లా మలేరియా అధికారి మాట్లాడుతూ ఒకటి రెండు ప్రాంతాల్లో మాత్రమే డెంగ్యూ వ్యాధి గుర్తించడం జరిగిందని అది కూడా లేకుండా చేయడానికి మున్సిపల్ అధికారులతో కలిసి డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలకుండా ఉండేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని కలెక్టర్‌కి విన్నవించారు. సమావేశంలో డిఎంహెచ్ఓ రామ గిడ్డయ్య, డిసిహెచ్ఎస్ శ్రీనివాస రావు, డిఐఓ ప్రవీణ్ కుమార్, టీబి అధికారి ఎల్.భాస్కర్, మలేరియా అధికారి నూకరాజు,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి రోజా పర్యటన ఏర్పాట్లు పరిశీలన



నందికొట్కూర్, జూలై 12, (మనం న్యూస్) : నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం లోని నందికొట్కూరు పట్టణం మరియు పగిడ్యాల నందు శాప్ ఆధ్వర్యంలో రూ.2.38 కోట్లతో నిర్మించిన ఇండోర్ స్టేడియాల ప్రారంభోత్సవానికి ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కతిక మరియు యువజనాభివద్ధి శాఖ మంత్రివర్యులు ఆర్.కె రోజా, శనివారం నంది కొట్కూరు పర్యటనకు వస్తున్న సందర్భంగా... బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ప్రాణ స్నేహితులు అఖిలేష్ యాదవ్ ఆధ్వర్యంలో నంది కొట్కూరు, పగిడ్యాలలో ఏర్పాట్లను బుధవారం బుధవారం పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి జూపాడుబంగ్లా జడ్పీటీసీ పోచ జగదీశ్వర రెడ్డి. పగిడ్యాల మాజీ జడ్పీటీసీ పుల్యాల నాగిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ తువ్వ శివరామకష్ణ రెడ్డి, వైయస్సార్సీపి యువ నాయకులు ఎక్కలదేవి చంద్రమౌళి , జూపాడుబంగ్లా మిడ్తూరు మండల నాయకులు శివనాగి రెడ్డి , కన్వీనర్ నాగార్జున రెడ్డి , నంద్యాల జిల్లా శాప్ కో-ఆర్డినేటర్ స్వామిదాసు రవికుమార్ , కర్నూలు జిల్లా శాప్ కో-ఆర్డినేటర్ పెరుమాళ్ళ శ్రీనాథ్ పగిడ్యాల మేజర్ గ్రామ సర్పంచి పెరు మాళ్ళ శేషన్న , కో ఆప్షన్ సభ్యులు కేశవరెడ్డి శ్రీనివాస రెడ్డి , ముచ్చుమర్రి ఎస్సై, వార్డు కౌన్సిలర్‌లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం



నందికొట్కూర్, జూలై 12, (మనం న్యూస్) : నంది కొట్కూరు శాసనసభ్యులు తోగుర్ ఆర్థర్ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లా నంది కొట్కూరు మండలం నాగటూరు గ్రామంలోని ఎంపీపీ స్కూల్, అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికింగా సందర్శించిన మన నందికొట్కూరు, శాసనసభ్యులు తొగురు ఆర్థర్. జలకల బోర్ల గురించి రైతన్నలు బైరెడ్డి సిద్ధార్థ్ దానికి చెందినటువంటి మాకు జలకల్లా బోర్లు వేయడం లేదని ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లడం జరిగింది. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే పై ఉన్నత అధికారుల దష్టికి తీసుకెళ్లి గ్రామంలోని సమస్యలను అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెవుల సుజాతమ్మ , నందికొట్కూరు సింగిల్ విండో చైర్మన్ సగినేల ఉషనయ్య.రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ హాజీ అబ్దుల్ షూకుర్. ఎల్ఐసి విశ్రాంత అధికారి శ్రీ మాధ వరం యేసు రత్నం ,సూజీత సిద్ధారెడ్డి.సగ్గేళ్ళ సుధాకర్. ఒకడి కష్ణారెడ్డి. ఆర్డబ్ల్యూఎస్ ఏఈడిఈ మండల అభివద్ధి అధికారిని శోభారాణి. కొణిదెల సర్పంచ్ నవీన్. వైస్ సర్పంచ్ భాస్కర్ రెడ్డి. కడప కడప కార్యక్రమాన్ని పర్యవేక్షణంగా నందికొట్కూరు పట్టణ సీఐ విజయ్ భాస్కర్ ప్రత్యేక దష్టి సారించారు. ఇతర అధికారులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు చేపట్టండి

• జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు సిటీ, జూలై 12, (మనం న్యూస్) : సెప్టెంబర్ 15 నాటికి ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని పంచాయతీరాజ్ ఎస్ఈ ని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉపాధి హామీ పనులు, ప్రయారిటీ భవనల నిర్మాణాల అంశాల మీద మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత భవనాలకు సంబంధించిన నిర్మాణాల మీద ప్రత్యేక శ్రద్ధ వహించారని కలెక్టర్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 15 నాటికి పెండింగ్ లో ఉన్న ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మండల స్థాయి అధికారులు ఈ అంశం మీద ఈరోజు సమీక్ష నిర్వహించుకొని, యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని పంచాయతీరాజ్ ఎస్ఈ కి పంపించాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి దేవనకొండ, కల్లూరు, కష్ణగిరి, ఆస్పరి మండలాలలో ఉపాధి హామీ పని దినాల శాతాన్ని తక్కువ నమోదు చేశారని కలెక్టర్ పేర్కొన్నారు. ఉపాధి హామీ పని దినాల శాతాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓలు, ఎపిఓ లను కలెక్టర్ అదేశించారు. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ ప్రజలకు ఉపాధి కల్పించడంలో, దివ్యాంగులకు ఉపాధి పనులు కల్పించడంలో పురోగతి సాధించాలన్నారు. (నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం) యాప్ ద్వారా ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కార్మికుల హాజరును తీసుకోవడంలో గూడూరు లాంటి మండలాలు 100 శాతం సాధిస్తుంటే క్రిష్ణగిరి, వెల్దుర్తి, నందవరం, దేవన కొండ మండలాలు 70 శాతం లోపల పురోగతి సాధించడం ఏంటని



కలెక్టర్ ప్రశ్నించారు. మీరు తక్కువ శాతాన్ని నమోదు చేయడం వల్ల జిల్లా పురోగతిలో వెనుక పడుతుందని అన్నారు. సంబంధిత ఎపిఓ లు కార్మికుల హాజరు శాతంలో పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆధార్ అథెంటిఫికేషన్ కి సంబంధించి పెద్దకడబూరు, ఆదోని మండలాలు తక్కువ శాతం పురోగతి సాధించారని పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ కి సంబంధించి బ్లూ ఫ్రాగ్ యాప్ నందు పిట్టింగ్ అప్డేషన్ చేయడంలో కల్లూరు మండలం తక్కువ శాతం లో ఉందని పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్లో ఉన్న చెత్త సంపద తయారీ కేంద్రాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ సుబ్రహ్మణ్యం, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గడప-గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ



పత్తికొండ, జూలై 12, (మనం న్యూస్) : పత్తికొండ నియోజక వర్గ రెవెన్యూ డివిజన్ కేంద్రమైన, మద్దికేర మండలం ఎం. అగ్రహారం గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో, ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీదేవమ్మ ప్రతి గడపకు వెళ్తూ జగనన్న ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కుల,మత పార్టీలకు అతీతంగా అమలు చేస్తున్నామని తెలియజేశారు. గ్రామంలో ప్రతి అవ్వ తాతను ఆప్యాయంగా పలకరించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 95% అమలు చేశామని తెలియజేశారు. అనంతరం అగ్రహారం గ్రామంలో జలజీవన్ మిషన్ క్రింద 57 లక్షల 22 వేల నిధులతో మంజూరెన ఇంటింటి కొళాయి పనులకు ఆర్డబ్ల్యూఎస్ మండల అధికారులు, గ్రామ సర్పంచు, ఎంపీటీసీ సభ్యులు, మార్కెట్ యార్డ్ చైర్మన్, జెడ్పీటీసీ స్థానిక నాయకులందరితో కలిసి ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మద్దికేర మండల వైఎస్ఆర్ పార్టీ నాయకులు, మార్కెట్ యార్డ్ చైర్మన్, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసి సభ్యులు అగ్రహారం గ్రామ వైఎస్ఆర్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.



## 17న బడుగు బలహీన వర్గాల సెమినార్..



• కరపత్రాలు విడుదల చేసిన ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్
• ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ నేతలు

కర్నూలు సిటీ, జూలై 12, (మనం న్యూస్) : బడుగు బలహీనర్గాల రౌండ్ టేబుల్ కు సంబందించిన కరపత్రాలను ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, బడుగు బలహీన వర్గాల ఐక్య వేదిక నాయకులు వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్.మద్దయ్య, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్,వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షులు షేక్ యూనుస్ భాష,వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ బి. సి.విభాగం రాష్ట్ర కార్యదర్శి దే ధనుంజయ ఆచారి, అఖిల భారత బి.సి రిజర్వేషన్ ల పోరాట సమితి జాతీయ కార్యదర్శి బత్తుల లక్ష్మీ కాంతయ్య తదితరులు విడుదల చేశారు. ఈ మేరకు బుధవారం నాడు నగరంలోని ఒక టెల్ నందు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ నేతలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్. సి,ఎస్.టి,బి. సి,మైనారిటీ వర్గాల సంక్షేమం కోసం ''బడుగు బలహీన వర్గాల ఐక్య వేదిక '' అనే సంఘాన్ని స్థాపించినట్లు ఈ వేదికకు కన్వీనర్లుగా సి హెచ్.మద్ధయ్య, మద్దూరు సుభాష్ చంద్రబోస్, షేక్ యూనుస్ బాష ,దేవపూజ ధనుంజయ ఆచారి,బత్తుల లక్ష్మీ కాంతయ్య లను, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వీరి ఆధ్వర్యంలో 17 వ తేదీన కర్నూలు మండల పరిషత్ మీటింగ్ హాలు నందు ''సామాజిక న్యాయం - జగనన్న తోనే సాధ్యం'' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించ నున్నట్లు ప్రకటించారు.దానికి సంబంధించిన కరపత్రాలను ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ తో కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ మాటాడుతూ రౌండ్ టేబుల్ సమావేశానికి బడుగు బలహీనర్గాల నాయకులందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. బడుగు బలహీ నర్గాల ఐక్య వేదిక కన్వీనర్ లు సి.హెచ్.మద్దయ్య,మద్దూరు సుభాష్ చంద్రబోస్,షేక్ యూనిస్ బాష,ధనుంజయ ఆచారి, బత్తుల లక్ష్మీ కాంతయ్య మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్రతి నియోజక వర్గంలో సామాజిక న్యాయం జగనన్న తోనే సాధ్యం అనే అంశం పై రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ నాయకులు అధిక సంఖ్యలో రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరు కావాలని పిలుపు నిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆలూరు మాజీ జెడ్పటీసీ సభ్యులు జి.రామ్ భీమ్ నాయుడు పాల్గొన్నారు.

## 17న సెమినార్...

కర్నూలు సిటీ, జూలై 12, (మనం న్యూస్) : ఈ నెల 17వ తేదీన ''సామాజిక న్యాయం - జగనన్నతోనే సాధ్యం'' అనే అంశంపై నిర్వహించనున్న పాంప్లేట్స్ మన కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది ఈకార్యక్రములో సామాజిక న్యాయం కార్యక్రమం నిర్వహకులు మద్దయ్య రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, సుభాష్ చంద్రబోస్ జిల్లా గ్రంథాలయ చైర్మన్. షేక్ యునుస్ భాషా ఉమ్మడి కర్నూలు జిల్లాల మైనార్టీ జిల్లా అధ్యక్షులు వైఎస్ఆర్సీపీ. దేవపూజ ధనుంజయ్య ఆచారి రాష్ట్ర కార్యదర్శి బిసి విభాగం వైఎస్ఆర్సీపీ. బత్తుల లక్ష్మీకాంతయ్య జాతీయ కార్యదర్శి అఖిల భారతీయ బిసి రిజర్వేషన్ల పోరాట సమితి. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు. పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దూసుకెళ్తున్న ఎమ్మెల్యే జెర దొడ్డి

కర్నూల్, జులై 12, మనం బ్యూరో : కర్నూలు జిల్లాలోని కోడుమూరు అసెంబ్లీ నియోజవర్గంలో అధికార పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ జెరదొడ్డి సుధాకర్ తనదైన శైలిలో ముందుకు దూసుకుపోతున్నారు. 2019 ఎన్నికల్లో మొదటిసారి పోటీ చేసి విజయం సాధించిన డాక్టర్ సుధాకర్ ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ నియోజకవర్గ ప్రజలను, ఆ కట్టుకుంటున్నారు. నియోజవర్గంలోని ప్రతి గ్రామంలోనూ తనకంటూ ఒక వర్గాన్ని ఏర్పాటు చేసుకొని మరింత బలాన్ని పుంజు కున్నారు.దీంతో నియోజవర్గం నుండి వచ్చే ఎన్నికల్లో రెండవసారి పోటీ చేసేందుకు ఆయన సమాయత్తమ వుతున్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ టికెట్ కూడా తనకే దక్కుతుందని ఆయన ధీమాతో ఉన్నారు. అయితే ఈ నియోజవర్గం నుంచి పోటీ చేసేందుకు పలువురు వైసిపి నాయకులు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. అంతేగాక ఎవరికి వారు నియోజవర్గంలో పర్యటిస్తూ ప్రచార కార్యక్రమం సాగిస్తున్నారు. ప్రధానంగా మంత్రి ఆదిమూలపు సురేష్ సోదరుడు ఆదిమూలపు సతీష్, సంధ్య విక్రమ్ కుమార్ , సిఐ శ్యామారావు నియోజకవర్గంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వ్ వాస్తూ నియోజకవర్గ ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. నియోజకవర్గంలో గత కొంతకాలంగా ఎమ్మెల్యే సుధాకర్, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి మధ్య గత కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్నాయి.మొదట కోట్ల హర్షవర్ధన్ రెడ్డి మద్దతుతో ఎమ్మెల్యేగా ఎన్నికైన డాక్టర్ సుధాకర్ ,ప్రస్తుతం కొన్ని కారణాలవల్ల ఆయనకు దూరమయ్యారు.దీంతో కోట్ల హర్షవర్ధన్ రెడ్డి మద్దతుతో పోటీ చేసేందుకు ఆదిమూలపు సతీష్, సంధ్యా విక్రమ్ కుమార్, శ్యామ రావు పోటీ పడుతున్నారు .వచ్చే ఎన్నికల్లో, తనకే పార్టీ టికెట్ దక్కుతుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరి వీరిలో ఎవరికి పార్టీ టికెట్ దక్కుతుందో వేచి చూడాల్సి ఉంది.

## మళ్లీ పోటీ చేస్తా నన్నే గెలిపించండి

• నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటున్న
• ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

కర్నూల్, జూలై 12, మనం బ్యూరో: కోడుమూరు నియోజక వర్గం శాసనసభ్యులుగా ఎన్నికైన తర్వాత నియోజకవర్గం లోని ప్రతి గ్రామాన్ని సందర్శించి సమస్యలు తెలుసు కొని ఎక్కడికి అక్కడే పరిష్కరించానని ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్ వివరించారు.ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ, గడపగడప కార్యక్రమం ,జన సురక్ష పథకాల్లో పాల్గొంటూ జగనన్న విద్యా దీవన వసతి దీవన, చేయూత, పింఛన్ల పంపిణీ వంటి కార్యక్రమాలు పేద ప్రజలకు అందజేశామన్నారు. వైసీపీ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలలో ముఖ్యమంత్రి జగన్ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు పథకాలు అందేలా చేసామన్నారు.80 శాతం పైగా నవరత్నాలు అమలు చేశామని ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ వివరించారు. గూడూరు నగర పంచాయతీకి సుమారు 70 కోట్ల రూపాయలు మంజూరు చేసి అభివద్ధి పనులు చేపట్టామన్నారు .అలాగే రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 300 లక్షల కోట్ల రూపాయలు వివిధ పథకాల కింద రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేశారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కోడుమూరు అసెంబ్లీ నుంచి పోటీ చేస్తున్నానని ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని ఆయన నియోజకవర్గ ప్రజలను కోరారు.

## ప్లాస్టిక్ బ్యాగులను నిషేధించాలి



వెల్దుర్తి, జూలై 12, (మనం న్యూస్) : జాతీయ పేపర్ బ్యాగ్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని గ్రంథాలయంలో బుధవారం గ్రంధాలయ అధికారిణి కవితా బాయి ఆధ్వర్యంలో జూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనం పర్యావరణాన్ని కాపాడుకుంటే రేపటి తరాలకు మంచి చేసిన వాళ్ళమవుతామని అన్నారు. ప్లాస్టిక్ బ్యాగులు ప్లాస్టిక్ సంచులు ప్లాస్టిక్ బాటిల్స్ ఎన్నో రకాల ప్లాస్టిక్ వస్తువుల్ని జీవితంలో నుంచి నిషేధించుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. పర్యావరణ హితాన్ని కోరుకునేవారు కొంచెం ఇబ్బంది అనిపించిన జ్యూట్ బ్యాగులను, పేపర్ సంచుల్ని,బట్ట సంచుల్ని వాడాలని కోరారు. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో కలవడానికి చాలా రోజులు పడుతుందని ఈ విషయం అందరికీ తెలిసి కూడా పాలీవినైల్ బ్యాగు లను వాడడం దురదష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక నుంచైనా పేపర్ బ్యాగులను, జ్యూట్ బ్యాగులను, సంచి బ్యాగులను వాడుదామని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ ప్రముఖ సినీ నటుడు లెక్చరర్ దీవాన్ వలి ,ఖాదర్ బాషా, గ్రంధాలయ సిబ్బంది బీబీ తదితరులు పాల్గొన్నారు.

## భూములను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్

ఆదోని, జూలై 12, మనం న్యూస్ : ప్రభుత్వ భవనాలకు నేషనల్ హైవే రోడ్డు సంబంధించిన ల్యాండ్ అలినేషన్ (భూమి పరాయికరణ) భూములను ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ నారాపు రెడ్డి మౌర్య పరిశీలించారు. బుధవారం ఆదోని పట్టణంలో అస్పరి రోడ్డులోని బైపాస్ రహదారి కి సంబంధించిన స్థల ప్రాంగణాన్ని ఏమ్మిగనూరు రోడ్డు లోని ఎస్. కొండాపూర్ గ్రామ సమీపంలో ఆర్టీవో, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కపటి రోడ్డు నందు పౌర సరఫరాల గోడం, పెద్దకడబూరు మండలం హనుమపురం గ్రామ సమీపంలో పౌర సరఫరాల గోడం, కొరకు ప్రభుత్వ భవనాలు నిర్మించుటకు అధికారులు నివేదికల ప్రతిపాదనలు పంపిన స్థలా ప్రాంతాలను క్షేతరస్థాయిలో జాయింట్ కలెక్టర్ పరిశీలించారు.

# బడి ఈడు పిల్లల నమోదుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి



- విద్యాశాఖ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్





నంద్యాల, జులై 12, (మనం న్యూస్) : బడి ఈడు పిల్లల నమోదుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చైల్డ్ ఇన్ఫో అడ్మిషన్ ప్రోగ్రాం పనితీరును కలెక్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే కి సంబంధించి ఇంటర్మీడియట్‌లో విద్యార్థులు ఎంతమంది అడ్మిషన్ పొందారు, ఇంటర్ ఫెయిల్ అయి తిరిగి కళాశాలలో చేరిన విద్యార్థులు ఎంతమంది తదితర వివరాలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి కళాశాలలో చైల్డ్ ఇన్ఫో అడ్మిషన్ పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థి చైల్డ్ ఇన్ఫోలో నమోదు కావాలన్నారు. అడ్మిషన్ సమయంలో టిసి, స్టడీ ఇతర సర్టిఫికెట్ల జారీలో ఆటంకాలు ఎదురైతే సంబంధిత పాఠశాలల హెడ్మాస్టర్లతో సంప్రదించి క్లియర్ చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేలో వాలంటీర్ ఏవిధంగా లాగిన్ అయి నమోదు చేస్తున్నాడన్న అంశాలపై కలెక్టర్ ఆరా తీస్తూ ఇద్దరు విద్యార్థుల డేటాను ఓపెన్ చేసి పరిశీలించారు. 5 నుండి 18 సంవత్సరాల్లోపు బడి బయట ఉన్న పిల్లలందరూ గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేలో కచ్చితంగా నమోదై పాఠశాలల్లో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విద్యాశాఖాధికారులను ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డి, ఆర్ఐఓ గురువయ్య శెట్టి, డిఐవిఈఓ సునీతా, కళాశాల ప్రిన్సిపల్ సోమశేఖర్ ఉపాధ్యాయ బందాలు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## మలాలా జన్మదినాన్ని పురస్కరించుకొని నూతన విద్యా విధానం





- విద్యార్థినీయులపై ప్రభావం అనే అంశంపై సెమినార్
- ఎస్ఎఫ్ఐ ఐద్వా డివైఎఫ్ఐ

కర్నూలు సిటీ, జూలై 12, (మనం న్యూస్) : కర్నూల్ నగరంలోని బి క్యాంప్ హాస్టల్ లో మలాలా జన్మదినాన్ని పురస్కరించుకొని నూతన విద్యా విధానం-విద్యార్థినీయులపై ప్రభావం అనే అంశంపై సెమినార్ ఎస్ఎఫ్ఐ ఐద్వా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాయి ఉదయ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సెమినార్ ను ఉద్దేశించి లెక్చరర్ అక్తర్ బాను, హాస్టల్ వార్డెన్ శిరీష మాట్లాడుతూ మాలాల జీవిత విశేషాలను ముఖ్యంగా చిన్న వయసులోనే మహిళ విద్య కోసం తాళిబండ్ల అరాచకాలు వ్యతిరేకంగా ఆమె సాధించిన పోరాటాన్ని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టడానికి గల కారణాలను తెలిపారు. ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేలు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ మాట్లాడుతూ మలాలా 1997 జూలై 12 వ తేదీన మింగోర పాకిస్థాన్‌లోని జన్మించారు. అత్యంత చిన్న వయసులో కేవలం 17 సం లకే నోబెల్ శాంతి బహుమతి గెలుచుకున్న వ్యక్తిగా పాకిస్థాన్ సాహస బాలిక మలాలా యూసఫ్‌జాయ్ అని అన్నారు. మహిళా విద్యా, ఉగ్రవాదుల అరాచకాలపై గళమెత్తినందకు ఆమెపై తీవ్ర వాదులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచరు. ప్రపంచం మొత్తం మీద విద్యావకాశాన్ని కోల్పోయిన 5,70,00,000 బాలబాలికల తరపున 40 లక్షల మంది సంతకాలు చేసిన మహాజరును ఉపన్యాసం తరువాత సమితి ప్రధాన కార్యదర్శి బాన్ కి మూన్‌కి మలాలా అందచేసింది. ఒక్క పాకిస్థాన్‌లోనే చదువుకు నోచుకోని బాలబాలికలు 50 లక్షలు. ఇప్పుడు స్వాత్‌లోయలో ప్రతి బాలిక గొంతు విప్పుతోంది. ఇక్కడ ప్రతి బాలిక మలాలాయే అని సీఎన్ఎన్ విలేకరి ఎదుట బాలికలంతా ముక్తకంఠంతో చెప్పారు. నూతన విద్యా విధానం అమలవుతే రాబోయే కాలంలో విద్య మొత్తం కేంద్రీకరణ, కార్పొరేటీకన్నా, మతతత్వీకరణ జరుగుతుందని తెలిపారు. కేంద్రీకరణ వల్ల ఉమ్మడి జాబితాలో ఉన్న విద్య కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోకి వెళుతుంది పర్యవేక్షణ సరిగా జరగక పేద మధ్యతరగతి వర్గాలకు విద్య అందే అవకాశం ఉండదని తెలిపారు. ఇది ఫెడరల్ వ్యవస్థకే తుట్లు పొడుస్తున్న అంశము అని వారు తెలిపారు. విద్యా కార్పొరేటీకరణ వల్ల దళితులు గిరిజనులు వెనుకబడిన తరగతులు ప్రాంతాల వారు ముఖ్యంగా విద్యార్థినిలు మహిళలు విద్యకి దూరమవు తారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే భారత దేశంలో లింగ వివక్షత కొనసాగుతుందని ఇలాంటి తరుణంలో కార్పొరేటీకరణ జరుగుతే మహిళ లను చదివించలేక తల్లిదండ్రులు చిన్న వయసులోనే చదువుకు దూరం చేసే ప్రమాదం ఉందని తెలిపారు. విద్యా కేంద్రాలను దాతత్వ సంస్థలకు అప్ప చెప్పడం వల్ల ప్రభుత్వం బాధ్యత లేదు అని ప్రభుత్వం క్లియర్ గా తప్పుకున్నట్లే అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం శాస్త్రీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా ఉందని తెలిపారు. కావున నూతన విద్యా విధానం 2020 విద్యార్థినీలు మహిళలు చదువుకు దూరం అవడానికి పరిస్థితులు తీసుకొస్తాయని తెలిపారు. మలాలా జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థిని విద్యార్థులు అందరం కలిసి తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు శామల ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు అమర్ నాయకులు నరసింహ, యోగి పాల్గొన్నారు.

## దమ్ముంటే వార్డ్ కార్పొరేటర్‌గా గెలువు పవన్ కళ్యాణ్

- 25వ వార్డ్ కార్పొరేటర్ సత్యనారాయణమ్మ



కర్నూలు సిటీ, జూలై 12, (మనం న్యూస్) : గ్రామాల్లో, వార్డుల్లో ఆత్మీయులకు స్వచ్ఛందంగా సేవలందించే వాలంటీర్లు ను జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాన్ సంఘవిద్రోహ శక్తులతో పోల్చడం సరికాదు అన్ని కర్నూలు నగర అధ్యక్షురాలు,25వ వార్డ్ కార్పొరేటర్ సత్యనారాయణమ్మ అన్నారు. అవ్వతాతలు, అక్క చెల్లెమ్మలు ఆప్యాయంగా పలకరించే వాలంటీర్ సోదర సోదరీమణులకు దురుద్దేశాలను ఆపాదించడం సరికాదు అన్ని అన్నారు. వాలంటీర్లు యువతులు సేవలందిస్తున్నారు. స్వచ్ఛంద సేవలో నిమజ్జమైన లక్షలాదిమంది వాలంటీర్లను కించపరుస్తూ వారి వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతీసేందుకు, సమాజంలో అలజడులు, శాంతి. భద్రతల సమస్య సష్టించేందుకు చేస్తున్న ప్రయత్నాలను మేము తిప్పికొడుతున్నాము అన్ని అన్నారు. గ్రామీణ ప్రజల అవసరాలు వారి అవస్థల గురించి కనీస అవగాహన లేని వారు మొత్తం వ్యవస్థనే అవమానించడం దారుణం. వార్డు మెంబరు కూడాలేని పవన్ కు కేంద్ర నిఘా సంస్థలు రిపోర్టు ఇచ్చాయా? మిస్సింగు, హ్యూమన్ ట్రాఫికింగ్కు పవన్ తేడా తెలుసు కోవాలి. వాలంటీర్లలో ఎక్కువ శాతం మహిళలే ఉన్నారన్న కనీస అవగాహన లేకుండా వాలంటీర్ల వ్యవస్థపై పవన్ చౌకబారు విమర్శలు చేస్తున్నారు అన్ని అన్నారు. రాష్ట్ర ప్రజలకు విశిష్ట సేవలందిస్తున్న. వాలంటీర్లకు పవన్ తక్షణమే క్షమాపణ చెప్పాలి. గౌరవ వేతనంతో స్వచ్ఛందంగా పనిచేస్తున్న వాలంటీర్లను అవమానించడం పవన్ దిగుజారుడు తనానికి నిదర్శనం. వాలంటీర్ల గురించి చెప్పాలంటే సేవా మూర్తులు, సంక్షేమ సారధులు. కోవిడ్ వేళ మానవతామూర్తులుగా నిలిచిన వాలంటీర్ల సేవలను ప్రధాని సైతం అభినందించారు. ఇకనైనా పవన్ ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి. పవన్ తన వ్యాఖ్యల్ని ఉపసంహరించుకుని వాలంటీర్లకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి. వాలెంటీర్ మనోధైర్యాన్ని దెబ్బతీసేలా తీవ్ర వ్యాఖ్యలు చేసిన పవన్ పై యాక్షన్, చర్యలు తీసుకోవాలని అన్నారు.

# అకస్మాత్తుగా నర్సరీలు తనిఖీ





- జిల్లా ఉద్యానవన అధికారి నాగరాజు

ప్యాపిలి, జులై 12, మనం న్యూస్: నర్సరీ నిర్వహకులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ పొంది ఉండాలని, రైతులకు బిల్లులు ఇవ్వాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు అన్నారు. ప్యాపిలి, వెంగళం పల్లి గ్రామాలలో వున్న నర్సరీలు జిల్లా ఉద్యాన అధికారి యూ. నాగరాజు తనిఖీ చేశారు. నర్సరీ నిర్వాహకులతో వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన నారును అందించేందుకు రూపొందించిన నిబంధనలు నర్సరీ నిర్వాహకులు పాటించాలని మరియు నర్సరీ కి సంబందంచిన రిజిష్టర్లు నర్సరీ నిర్వహణ, విత్తన కొనుగోలు, నారల అమ్మకపు ,విసిటర్ రిజిష్టర్ తప్పనిసరిగా నర్సరీ యాజమాన్యులు నిర్వహించాలని సూచించారు. లైసెన్స్ నంబర్ ప్రింట్ అయిన బిలుల్లు మాత్రమే నర్సరీ వారు రైతులకు ఇవ్వాలని తెలియజేశారు. నర్సరీ నిభందనలు ఉలఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటము హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో డోన్ ఉద్యాన అధికారి జి. కల్యాణి నంద్యాల సాంకేతిక అధికారి హరినాథ్, ఆర్బికే సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రక్షాళన చేయాలనుకోవడమే డీపీఓ చేసిన నేరమా?

కర్నూలు సిటీ, జూలై 12, (మనం న్యూస్) : నిబద్ధత, విలువలకు కట్టుబడిన జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు పై కొందరు పనిగట్టుకొని బురద చల్లేందుకు యత్నించడం అత్యంత చేయమైన చర్యగా నవీన పంచాయతీ కార్యదర్శుల సంఘం పేర్కొంది. ఈ మేరకు సంఘం ముఖ్య కార్యనిర్వాణాధికారి కె. గిరి శ్రీకాంత్ ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. రుజాగ్రస్తంగా మారిన డీపీఓ కార్యాలయాన్ని ప్రక్షాళన చేయడమే ఆయన చేసిన నేరమా అని ప్రశ్నించారు. అవినీతి ఊబిలో కూరుకుపోయిన వారు తమకు అంటిన మకిలిని డిపిఓ పై రుద్దేందుకు కుట్రపూరిత వ్యవహారాలకు తెర దీశారన్నారు. దాదాపు 410 మంది గ్రేడ్-5 పంచాయతీ కార్యద ర్శుల, 900 మంది డిజిటల్ అసిస్టెంట్ల ప్రొబేషన్ నిర్ధారణ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా చేసి వారు అందరి మన్ననలు అందుకు న్నారని గుర్తు చేశారు. సమస్యలు ఉన్న ప్రతి ఉద్యోగి తమ ఆవేదనను నేరుగా డీపీఓ వారికి తెలియజేసే స్నేహపూర్వక వాతావరణాన్ని నెలకొల్పారన్నారు. గతంలో బదిలీల ప్రక్రియ అంటే భారీ స్థాయిలో చేతులు తడపాల్సి వచ్చేది. అలాంటి దిక్కుమాలిన సంస్కతికి చరమగీతం పాడిన వ్యక్తి డిపిఓ, తమ ఆదాయానికి గండి కొట్టారన్న అక్కసుతో కొందరు తెరచాటు దుష్టపన్నాగాలతో వ్యక్తిత్వ హననానికి పాల్పడడం శోచనీయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల వ్యవస్థలో నిజాయతీపరులు అంతరించిపోతున్న కాలమిది. వ్యవస్థలో విలువలకు కట్టుబడిన వారు అత్యల్ప సంఖ్యాకులుగా మిగిలిపోయిన తరుణమిది. ఈ రుజాగ్రస్త వ్యవస్థలో నీతి నిజాయతీతో బతకడం అంటే త్యాగాలు చేయడమే. ఆ కోవకు చెందిన వ్యక్తి శ్రీ నాగరాజు నాయుడు గారు. దారి తప్పిన పరిపాలన వ్యవస్థను గాడిన పెట్టేందుకు యత్నించడమే ఆయన చేసిన నేరం. సూర్యుడిపై దుమ్మెత్తి పోస్తే ఏమి జరుగుతుందో అందరికీ తెలిసిందే. అవినీతిపరులు దర్జాగా నిస్సిగ్గుగా తిరుగుతూ నిజాయతీపరులకు మకిలి అంటించాలని ప్రయత్నిస్తున్నారు. ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే అంటే ఇదే. నిబద్ధతను, విలువలను నమ్ముకున్న వారిని ప్రశంసించకపోయినా పర్వాలేదు. కానీ విమర్శించే ముందు ఒక క్షణం ఆలోచించండి అంటూ నవీన పంచాయతీ కార్యదర్శుల సంఘం హితవు పలికింది.

## మతోన్మాదశక్తులను తరిమికొడదాం



కర్నూలు సిటీ, జూలై 12, (మనం న్యూస్) : దేశంలో మతోన్మాదశక్తులు పెట్రేగి దేశసమైక్యతను దెబ్బతీస్తున్నాయని కర్నూలు కవులు , కళాకారులు ఈ తరహా ఉన్మాదానికి వ్యతిరేకంగా కలాలు ఝుళిపించాలని కర్నూలు కవులు ఆకాంక్షించారు. నగరంలోని లలిత కళాసమితిలో దేశస్వాతంత్ర్యం కోసం అమరుడైన కర్నూలు చివరి నవాబు గూలాం రసూల్ ఖాన్ 183వ వర్ధంతి సభను బుధ వారం రాత్రి లలితకళాసమితిలో ఇంటెలెక్చువల్ కలెక్టివ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గులాం రసూల్ ఖాన్ జీవితాన్ని యువతరానికి, విద్యార్థులకు పరిచయం చేయాలని అలా చేసినపుడే విద్యార్థుల్లో దేశభక్తిని రగిలించిన వాళ్ళమౌతామని కవులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ వర్ధంతి సభలో కవులు జి.వెంకటకష్ణ, కథా-రచయిత మారుతీ పౌరోహితం, యస్ యండి ఇనాయతుల్లా, నాగేశ్వరాచారి, ఖాదర్ ,యస్డివి అజీజ్ , యస్సీ యస్టి మైనార్టీ నాయకులు పట్నం రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



కర్నూలు సిటీ, జూలై 12, (మనం న్యూస్) : గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ గారికి 12వ వార్డ్ నాయకులు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. వైస్సార్సీపీ జగన్ అన్న ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వడ్డగిరి, బాబు జీ నగర్ 12వ వార్డు 29 సచివాలయం పరిధిలోని కొనసాగింది. ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాల గురించి జగనన్న చేస్తున్న అభివద్ధి పనుల గురించి వివరించారు. స్థానికంగా అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కో ఆప్షన్ మెంబెర్లు నయీమ్ పాషా, చాట్ల మేరీ, ఏజాజ్ అలీ ఖాన్, హనీఫ్, షైక్ షా, శ్రీను , భాస్కర్, సచివాలయం కన్వీనర్లు, వైస్సార్సీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ జయప్రదం చేయండి



ఎమ్మిగనూరు, జులై 12, మనం న్యూస్ : పట్టణంలోని ఆర్‌ఎవీఎఫ్, ఆర్‌విపిఎస్ రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యం లో 28న చలో ఢిల్లీ కార్యక్రమం కరపత్రా లను విడుదల చేయడం జరిగింది ఈ సంద ర్భంగా నాగన్న కష్ణ నల్లారెడ్డి ఖాజా బతకన్న మాట్లాడుతూ రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలనీ కష్ణ నదిపై సంగమేశ్వరం దగ్గర తీగల వంతెనకు బదులుగా బ్రిడ్జికం బ్యారేజీని నిర్మించాలని కర్ణాటక అక్రమంగా నిర్మిస్తున్న అప్పర్ భద్ర ప్రాజెక్టును నిలుపుదల చేయాలని ఈ ప్రాజెక్టు వలన రాయలసీమ ఎడారిగా మారే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు మరియు కర్నూల్ లో కష్ణానది యాజమాన్య బోర్డును ఏర్పాటు చేయాలని అలాగే ఎల్ఎల్సి హెచ్.ఎల్.సి కాలువ లను స్థిరీకరించి చివరి ఆయ కట్టు వరకు నీరు అందించాలని డిమాండ్ ముఖ్యంగా రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ఉండేల కన్న ప్యాకేజీ ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో నాయకులు వెంకటేష్ బాలు రవి రవీంద్ర ఏసోబు మణిరత్నం వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో బజారు ఏర్పాటు



ఎమ్మిగనూరు, జులై, మనం న్యూస్ : పట్టణంలోని ముఖ్య అతిథిగా మన ప్రియతమ నాయకులు సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి చేతులు మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు, కమీషనర్, జిల్లా సమఖ్య అధ్యక్షురాలు, కౌన్సిలర్లు, ఇన్ చార్జీలు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెంచు కుటుంబాలను అభివృద్ధి చేస్తాం



మహానంది, జులై 12, మనం న్యూస్ : మహానంది సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో నివాసాలు ఏర్పాటు చేసుకున్న చెంచు కుటుంబాలనుఅభివద్ధి చేస్తామని హుండాయ్ కంపెనీ ప్రతినిధి రోహిత్, వి ఆర్ ఓ సంస్థ డైరెక్టర్ నరసింహ రెడ్డిలు చెంచుగూడెంను సందర్శించారు. ముందుగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పళ్ళ తోటలను పరిశీలించారు.డ్రిప్ ను కూడా త్వరలోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు. వారివెంట ప్రాజెక్టు కో ఆర్డినేటర్ రామ్మోహన్ రెడ్డి, సి ఓ పుల్లయ్య, గూడెం ప్రెసిడెంట్ చలం చలం శీను, గూడెం వాసులు వున్నారు.

## నర్సరీలను సందర్శించిన ఉద్యాన అధికారి



వెల్దుర్తి, జులై 12, (మనం న్యూస్) : వెల్దుర్తి మండల పరిధిలోని రామళ్లకోట గ్రామంలోని, ఉద్యాన అధికారి విజయ లక్ష్మి కూరగాయల నర్సరీలను సందర్శించారు. నర్సరీలోని రికార్డులను తనిఖీ చేసారు. ఈ సందర్భంగా నర్సరీ యజమానులకు సూచనలు తెలుపుతూ ప్రతి ఒక్క నర్సరీ యాజమాని నర్సరీ యాజమాన్య పద్ధతులను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. నర్సరీ నందు కూరగాయల మొక్కలు కొన్న ప్రతి రైతుకు బిల్లు ఇవ్వవలసినదిగా ఆదేశించారు.ఈ కార్యక్రమం నందు ఉద్యాన సహాయకులు పి.సాంబశివుడు రైతులు, నర్సరీ యజమానులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో డెంగీపై అవగాహన సదస్సు, ర్యాలీ



రుద్రవరం, జులై 12, మనం న్యూస్ : ఆదర్శ పాఠశాల రుద్రవరం యందు, డెంగీపై అవగాహన సదస్సు ర్యాలీ ప్రిన్సిపాల్ నాగేశ్వర రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ యోగేశ్వరయ్యా ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థిని విద్యార్థులకి అవగాహన చేశారు యోగిశ్వరయ్యా మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. మొదటి దశలోనే డెంగీ లక్షణాలు గుర్తిస్తే వ్యాధిని నివారించవచ్చని తెలిపారు. అందరూ కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు ఉపాధ్యాయ బందం నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## నాన్న, కొడుకులతో ఆడిన ఆటగాడిగా కోహ్లీ అరుదైన ఘనత!

డొమినికా: వెస్టిండీస్ పర్యటనలో ఉన్న టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు. వెస్టిండీస్‌తో రెండు టెస్టల సిరీస్లో భాగంగా బుధవారం ప్రారంభమైన తొలి మ్యాచ్ బరిలోకి దిగిన కోహ్లీ.. నాన్న, కొడుకులతో కలిసి ఆడిన రెండో భారత క్రికెటర్‌గా చరిత్రకెక్కాడు. పన్నెండేళ్ల కిందట వెస్టిండీస్ పర్యటనలోనే టెస్టుల్లోకి అరంగేట్రం చేసిన విరాట్ కోహ్లీ.. అప్పుడు విండీస్ ఆటగాడు శివనారాయణ్ చంద్రపాల్‌తో ఆడాడు. 12 ఏళ్ల తర్వాత తాజా పర్యటనలో అదే శివనారయణ్ కుమారుడు త్యాగ నారాయణ్ చంద్రపాల్‌తో ఆడుతున్నాడు. తాజాగా జరుగుతున్న మ్యాచ్‌ల వెస్టిండీస్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకోగా.. త్యాగ్ నారయణ్ ఓపెనర్‌గా బరిలోకి దిగాడు. దాంతో తండ్రీ, కొడుకుతో కలిసి ఆడిన ఆటగాడిగా విరాట్ కోహ్లీ.. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ సరసన చేరాడు. 1992లో ఆసీస్ మాజీ ఆటగాడు జెఫ్ మార్ష్‌తో తలపడిన సచిన్.. 2011/12 సమయంలోఆయన కుమారుడు షాన్ మార్ష్‌తో కూడా ఆడాడు. ఇక టాస్ గెలిచి బ్యాటింగుకు దిగిన వెస్టిండీస్ నిలకడగా ఆడుతోంది. త్యాగ్ నారయణ్ చంద్రపాల్.. క్రైగ్ బ్రాత్వైట్ భారత పేసర్లను సమర్థవంతంగా ఎదుర్కొం టున్నారు. 7 ఓవర్లు ముగిసే సరికి విం డీస్ వికెట్ నష్ట పోకుండా 21 పరుగులు చేసింది. ఇక అందరూ ఊహించినట్లుగానే ఈ మ్యాచ్‌తో యశస్వీ జైస్వాల్, ఇషాన్ కిషన్ టెస్ట్ క్రికెట్లోకి అరంగేట్రం చేశారు. తెలుగు తేజం కేఎస్ భరత్‌పై వేటు వేసిన టీమిండియా మేనేజ్మెంట్.. మూడో పేసర్‌గా జయదేవ్ ఉనాద్కత్‌కు అవకాశం ఇచ్చింది. లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం యశస్వీ జైస్వాల్‌ను ఓపెనర్గా ప్రమోట్ చేసింది. శుభ్మన్ గిల్‌కు ఫస్ట్ డౌన్ బాధ్యతలు అప్పగించింది. బోర్డర్ గవాస్కర్ సిరీస్తో పాటు డబ్ల్యూటీసీ ఫైనల్లో కేఎస్ భరత్ విఫలమవడంతోనే అతనిపై వేటు వేసినట్లు అర్థమవుతోంది. కేఎస్ భరత్ కీపర్‌గా రాణించినా.. బ్యాటిం గ్‌లో దారుణంగా విఫలమయ్యాడు. దాంతో పాటు ఇషాన్ కిషన్ లెఫ్టాం డర్ కావడం అతనికి అదనపు బలంగా మారింది.

### కుర్రాళ్లతో పోటీ పడుతున్న

# 'కింగ్ కాజు'




ఆటకు వయసు అడ్డంకి కాదని నిరూపించాడు ఓ ఫుట్‌బాల్ ప్లేయర్. ఆరు పదుల వయసు మీదపడుతున్నా ఆట మీద ఉన్న మక్కువతో తన కెరీర్ను కొనసాగిస్తున్నాడు. మామూలుగా అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో 35 ఏండ్ల వయసులో కెరీర్‌కు వీడ్కోలు పలుకుతుంటారు. కానీ, జపాన్ వెటరన్ ప్లేయర్ కజుయోషి మియుర విషయంలో మాత్రం మరోలా ఉంది. 56 ఏండ్ల వయసులోనూ యువకులకు దీటైన పోటీనిస్తూ ముందుకు సాగుతూ.. రిటైర్‌మెంట్ కావడానికి నిరాకరిస్తున్నాడు. ప్రస్తుత ప్రపంచ ఫుట్‌బాల్‌లో ఎక్కువ వయసు ఉన్న ఏకైక ప్లేయర్‌గా మియుర కొనసాగుతున్నాడు. పోర్చుగల్‌కు చెందిన లిగా2తో కలిసి మరో సీజన్‌కు కాంట్రాక్టు పొందిన మియురాను అందరూ ముద్దుగా 'కింగ్ కాజు' అని పిలుచుకుంటారు. సరిగ్గా 37 ఏండ్ల క్రితం తన ప్రొఫెషనల్ కెరీర్ మొదలుపెట్టిన మియుర.. జపాన్ తరఫున అత్యధిక కాలం కొనసాగాడు. అంతర్జాతీయ స్థాయిలో జపాన్‌కు 89 మ్యాచ్‌లు ఆడిన ఈ వెటరన్ సాకర్ ప్లేయర్ 55 గోల్స్ చేశాడు. 1992లో ఏఎఫ్సీ ఆసియా కప్ గెలిచిన జపాన్ జట్టులో మియుర సభ్యుడు కావడం విశేషం. 23 ఏండ్ల క్రితం జపాన్ జాతీయ జట్టు నుంచి వీడ్కోలు తీసుకున్న మియూర.. పోర్చుగల్ క్లబ్‌కు సేవలందిస్తున్నాడు.

## పాకిస్థాన్ మంత్రికి ధీటైన బదులిచ్చిన బీసీసీఐ..!

గతకొంతకాలంగా ఆసియాకప్, ప్రపంచకప్ విషయంలో పాక్ పెద్ద డ్రామా నడిపిస్తున్నది. ఇటీవల, హైబ్రిడ్ మోడల్లో ఆసియా కప్ నిర్వహణకు అంగీకరించిన పీసీబీ.. తాజాగా టోర్నీ నిర్వహణపై రచ్చ చేసేందుకు ప్రయత్నిస్తున్నది. భారత జట్టు పాక్కు రాకపోతే.. ప్రపంచకప్‌లో పాక్ మ్యాచ్లను తటస్థ వేదికల్లో నిర్వహించాలని మొండిగా వాదిస్తున్నది. ఇటీవల పాక్ క్రీడాశాఖ మంత్రి అహ్సాన్ మజారీ సైతం భారత జట్టు పాక్‌కు రాకుంటే.. మెగా టోర్నీకి పాక్ జట్టును పంపమంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. పాక్ మంత్రి వ్యాఖ్యలపై ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ ధీటుగా బదులిచ్చారు. ఏం జరిగినా టీమిండియా పాక్‌కు వెళ్లదని ఆయన స్పష్టం చేశారు. ఐసీసీ చీఫ్ ఎగ్జిక్యూటివ్స్ సమావేశం సందర్భంగా ఆయన డర్బన్‌కు వెళ్లారు. గురువారం జరగనున్న ఐసీసీ బోర్డు సమావేశానికి ముందు బీసీసీఐ కార్యదర్శి జై షా, పీసీబీ ప్రతినిధి చీఫ్ జకా అష్రఫ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అరుణ్ ధుమాల్ మాట్లాడుతూ.. బీసీసీఐ సెక్రెటరీ పీసీబీ చీఫ్ జకా అష్రాఫ్‌తో సమావేశమై ఆసియా కప్ షెడ్యూల్ ఖరారు చేశారు. టోర్నమెంట్ ఇంతకు ముందు చర్చించిన విధంగానే కొనసాగుతుందన్నారు. లీగ్ రౌండ్‌లో పాకిస్థాన్‌తో నాలుగు మ్యాచ్‌లు జరగనుండగా.. శ్రీలంకలో తొమ్మిది మ్యాచ్‌లు జరుగుతాయి. ఇందులో పాక్, భారత్ మ్యాచులు రెండున్నాయి. ఇరు జట్లు ఫైనల్‌కు చేరితే మూడో మ్యాచ్ సైతం శ్రీలంకలోనే జరుగుతుంది. అయితే, ఆసియా కప్ కోసం భారత్ పొరుగుదేశానికి వెళ్తుందని.. పాక్ మీడియాలో వస్తున్న వార్తలను ధుమాల్ ఖండించారు. అవన్నీ తప్పుడు వార్తలేనని స్పష్టం చేశారు. భారత్ పాక్‌కు వెళ్లడం లేదన్నారు. అయితే, ఆసియా కప్‌లో స్వదేశంలో కేవలం పాక్ ఒకే మ్యాచ్ ఆడనున్నది. అది కూడా నేపాల్ జట్టుతో ఆడతుంది. మిగతా మూడు మ్యాచ్లు బంగ్లాదేశ్-శ్రీలంక, ఆఫ్ఘనిస్థాన్ - బంగ్లాదేశ్, శ్రీలంక-ఆఫ్ఘనిస్థాన్ మ్యాచ్‌లు జరగనున్నాయి. వాస్తవానికి ఆసియా కప్ అతిథ్యంపై ఏడాదిగా వివాదం నడుస్తున్నది. టోర్నీకి పాక్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. ప్రస్తుతం భారత్-పాక్ సంబంధాల నేపథ్యంలో టీమిండియా పాక్‌కు వెళ్లేందుకు నిరాకరిస్తున్నది. ఈ క్రమంలో హైబ్రిడ్ మోడల్‌లో కప్ నిర్వహించేందుకు ప్రతిపాదించింది. ఆ తర్వాత అప్పటి నుంచి పీసీబీ డ్రామాకు తెర లేపింది. అప్పటి పీసీబీ మాజీ చీఫ్ రమీజ్ రాజా ప్రపంచకప్ కోసం భారత్‌కు రామని బెదిరింపులకు దిగింది. ఆ తర్వాత పీసీబీ తాత్కాలిక చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నజాం సేథి మొదట ససేమిరా అన్నా.. ఆ తర్వాత టోర్నీని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేందుకు అంగీకారం తెలిపారు. పాకిస్థాన్‌లో నాలుగు మ్యాచ్‌లు నిర్వహించాలని నిర్ణయించగా, సూపర్ ఫోర్ సహా ఫైనల్‌తో సహా అన్ని మ్యాచ్‌లు శ్రీలంకలో నిర్వహించేందుకు అంగీకరించారు. ఆ తర్వాత మళ్లీ పాక్ ప్రభుత్వం పీసీబీ చైర్మన్‌ను మార్చింది. ప్రస్తుతం ఇంకా కొత్త చైర్మన్‌ను ప్రకటించాల్సి ఉంది.







### ఉస్తాద్ స్టైల్‌లో డబుల్ ఇస్మార్ట్

## షూటింగ్ షురూ..

టాలీవుడ్ డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్, రామ్ కాంబినేషన్లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్‌కు సీక్వెల్ వస్తుందని తెలిసిందే. డబుల్ ఇస్మార్ట్ టైటిల్‌తో వస్తున్న ఈ చిత్రం ఇటీవలే గ్రాండ్‌గా షురూ అయింది. తాజాగా ఫొటో రూపంలో స్టన్నింగ్ అప్‌డేట్ అందించింది పూరీ జగన్నాథ్ టీం. హై ఆక్టేన్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా వస్తున్న ఈ సినిమా షూటింగ్ బుధవారం షురూ అయింది. రామ్‌పై ఉస్తాద్ స్టైల్లో వ్యాన్లో వచ్చే సీన్‌ను షూట్ చేసినట్టు తాజా లుక్‌తో తెలుస్తోంది. పూరీ ఇస్మార్ట్ శంకర్‌ను బీట్ చేసేలా డబుల్ ఇస్మార్ట్ ఇంట్రడక్షన్ సీన్ ప్లాన్ చేశాడా..? ఏంటీ అని తెగ చర్చించుకుంటున్నారు ఈ ఫొటో చూసిన మూవీ లవర్స్, నెటిజన్లు. షాట్ తీసిన తర్వాత పూరీ జగన్నాథ్ డీవోపీ టీంతో చర్చిస్తున్న లుక్ ఇప్పుడు నెట్టింట్లో ట్రెండింగ్ అవుతోంది. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో 2024 మార్చి 8న విడుదల చేస్తున్నట్టు పూరీ కనెకట్స్ బ్యానర్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇస్మార్ట్ ఈజ్ బ్యాక్.. ఈ సారి డబుల్ ఇంపాక్ట్.. అని ట్వీట్ చేసి సిని మాపై అంచనాలు అమాంతం పెంచేశారు. ఇప్పటికే శక్తిమంతమైన త్రిశూలం.. బ్యాక్ డ్రాప్‌లో మంటలు కనిపి స్తున్న లుక్ నెట్టింట్లో ట్రెండింగ్ అవుతోంది. లైగర్ భారీ డిజాస్టర్ తర్వాత నిరాశలో పడ్డ ఫాలోవర్లు, అభిమానులకు డబుల్ ఇస్మార్ట్‌తో మళ్లీ ఫాంలోకి రావాలని కసిగా చూస్తున్నట్టు క్లారిటీ ఇచ్చేస్తున్నాడు పూరీ. ఫస్ట్ పార్టును మించి డబుల్ ఎంటర్టైన్‌మెంట్ సినిమాలో ఉండబోతున్నట్టు టైటిల్లోనే క్లారిటీ ఇచ్చేశాడు పూరీ. రామ్ ప్రస్తుతం బోయ పాటి శ్రీను దర్శకత్వంలో స్కంద సినిమాలో నటిస్తున్నాడు. యాక్షన్ ఎంట ర్టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీ వినాయక చవితి కానుకగా సెప్టెంబర్ 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. లైగర్ ఫేం విష్ణు రెడ్డి ఈ చిత్రంలో నటిస్తున్నట్టు తెలుస్తోండగా.. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది.



### కమల్‌హాసన్‌తో సీక్వెల్‌కు ప్లాన్..

## గౌతమ్ వాసుదేవ్ మీనన్ క్లారిటీ



గౌతమ్ వాసుదేవ్ మీనన్ దర్శకత్వంలో వచ్చిన క్రైం యాక్షన్ థ్రిల్లర్ జోనర్ ప్రాజెక్ట్ రాఘవన్. కమల్ హాసన్ టైటిల్ రోల్‌లో నటించగా.. జ్యోతిక, కమలినీ ముఖర్జీ ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటించారు. ఈ క్రేజీ సినిమాకు సీక్వెల్ ఉండబోతుందని గతంలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్ అందించాడు గౌతమ్ మీనన్. ఓ ఇంటర్వ్యూ ఇదే విషయమై మాట్లాడుతూ.. తాను ఇటీవలే కమల్ హాసన్‌ను కలిశానని చెప్పాడు గౌతమ్ మీనన్. కమల్ హాసన్‌కు 45 నిమిషాలపాటు కథ వినిపించినట్టు చెప్పాడు. సీక్వెల్ పార్టుకు సంబంధించిన స్క్రిప్ట్ పనులు దాదాపు పూర్తయినట్టేనన్నాడు. ప్రస్తుతం విక్రమ్ హీరోగా తెరకెక్కిస్తున్న ధ్రువ నక్షత్రం : యుద్ధ కాండం విడుదలైన తర్వాత రాఘవన్ 2 ప్రాజెక్ట్‌పై దృష్టి పెట్టబోతున్నట్టు తెలియజేశాడు. ఇటీవలే రాఘవన్ సినిమా గ్రాండ్‌గా రీరిలీజ్ అవగా.. మరో సారి సక్సెస్ టాక్ తెచ్చుకుంది. ఈ సినిమా హరీష్ జైరాజ్ సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ చిత్రంలో పెళ్లి చూపులు ఫేం రీతూవర్మ ఫీ మేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. ఐశ్వర్యా రాజేశ్, సిమ్రాన్, రాధికా ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.ఈ సినిమా నుంచి మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్లు క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఇప్పటికే విడుదల చేసిన ధ్రువ నక్షత్రం ట్రైలర్ ఫ్యాన్స్‌కు కావాల్సిన ఎంటర్టైన్మెంట్ అందించబోతున్నట్టు చెబుతోంది.

మనం సినిమా
manamcinema

## ఓ వైపు కశ్మీర్ అందాలు.. మరోవైపు సాయిపల్లవి సోయగాలు



అందం, అభినయం, డ్యాన్స్.. ఇలా ఏ విషయంలోనైనా తనకు రానెవరూ పోటీ అని చెప్పే భామల్లో టాప్‌లో ఉంటుంది సాయిపల్లవి. తెలుగుదనం ఉట్టిపడేలా కనిపించే ఈ తమిళ బ్యూటీ డ్యాన్స్ చేస్తుందంటే చాలు.. నెమలి నాట్యం చేస్తుందా అన్నట్టుగా అనిపిస్తుందని మూవీ లవర్స్ చెబుతుంటారు. నెట్టింట ఏదో ఒక న్యూస్‌తో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచే సాయి పల్లవి తాజాగా కొత్త స్టిల్స్‌తో అందరి మనసు దోచుకుంటోంది. సాయిపల్లవి ప్రస్తుతం శివకార్తికేయన్‌తో కలిసి ఎస్కే 21లో నటిస్తోంది. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా షూటింగ్ కొన్ని రోజులుగా కశ్మీర్‌లో కొనసాగుతోంది. ఈ చిత్రంలో ఫీమేల్ లీడ్ రోల్ పోషిస్తున్న సాయిపల్లవి కశ్మీర్ లొకేషన్‌లో దిగిన ఫొటోలు ఇప్పటికే నెటిజన్ల మనసు దోచేస్తున్నాయి. తాజాగా అందానికే అద్దానివే.. అమ్మాయికే అర్థానివే.. అంటూ మురారి సినిమాలోని పాటను గుర్తు చేస్తోంది సాయిపల్లవి. సాయిపల్లవి వైట్ అండ్ వైట్ డ్రెస్‌లో జాలువారు తున్నట్టుగా కనిపిస్తున్న కురులతో కశ్మీర్ అందాలను ఆస్వాదిస్తున్న స్టిల్స్ ఇప్పుడు నెట్టింట్లో ట్రెండింగ్ అవుతున్నాయి. ఓ వైపు కశ్మీర్ అందాలు.. మరోవైపు సాయిపల్లవి సోయగాలు ఒకే ఫ్రేమ్‌లో ఉంటే ఎలా ఉంటుంది. చూసేందుకు రెండు కండ్లు చాలవా అన్నట్టుగా ఉన్న తాజా లుక్స్‌తో నెటిజన్లు ఫిదా చేస్తోంది సాయిపల్లవి. ఎస్కే21లో విశ్వరూపం ఫేం రాహుల్ బోస్ విలన్‌గా నటిస్తున్నాడు. కశ్మీర్‌లో ఎస్కే21 చిత్రీకరణ ఈ నెలాఖరు వరకు కొనసాగనుంది. శివకార్తికేయన్ ప్రస్తుతం మడొన్నే అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న మావీరన్‌లో నటిస్తున్నాడు. జులై 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్‌లో బిజీగా ఉన్నాడు. త్వరలోనే ఎస్కే21 షూటింగ్‌లో జాయిన్ కానున్నాడు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.